తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
23 ఆగష్టు 2026
పేజీలు : 8
Follow :

## కుల,మత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ

# ఇందిరమ్మ ఇండ్లు



**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**

- ○పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ సంకల్పం
- ○ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్ ల పరిశీలన : లబ్దిదారులతో ముఖాముఖి భేటీ
- ○హైదరాబాద్ తరహాలో నిజామాబాద్ లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి స్థల పరిశీలన
- ○అట్టహాసంగా లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 జనంసాక్షి :** పేదల సొంతింటి కలను సాకారం చేసి, వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే ప్రజా ప్రభుత్వం సంకల్పమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నిజామాబాద్ నగరంలో శనివారం మంత్రి పలు ప్రాంతాలలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. నాగారంలోని నిర్మితి కేంద్రంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారుల కోసం నిర్మించనున్న హౌసింగ్ టవర్స్ స్థలాన్ని పరిశీలించారు. రెండు ఎకరాల విస్తీర్ణంలో ఆరు అంతస్తులతో కూడిన టవర్స్ నిర్మించనున్న నేపథ్యంలో తగిన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. అనంతరం 43వ డివిజన్ లోని పాముల బస్తీలో ఇందిరమ్మ పథకం కింద ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులతో మంత్రి పొంగులేటి భేటీ అయ్యారు. ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, సకాలంలో బిల్లులు వచ్చాయా? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తమ సొంత ఇంటి కలను సాకారం చేసిందని లబ్దిదారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా తమ కృతజ్ఞతలు తెలియజేయాలని మంత్రిని కోరారు. లబ్దిదారులను కలిసి వారి సంతోషంలో పాలు పంచుకోవడం తనకు కూడా ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి హర్షం వెలిబుచ్చారు. లబ్ధిదారులకు గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన వస్త్రాలు బహూకరించారు. చివరి దశ నిర్మాణంలో ఉన్న ఇళ్లను సైతం సందర్శించి, త్వరగా నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అక్కడి నుండి ఐ.డీ.ఓ.సీని ఆనుకుని నిర్మించిన రెండు పడక గదుల ఇళ్ళను మిగతా 2లో

## ప్రణాళిక ప్రకారం రాజన్న ఆలయ నిర్మాణ పనులు చేపట్టాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ఆలయ విస్తరణ అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష




**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 22 (జనంసాక్షి);** వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ,అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి,నిత్యాన్నదాన సత్రం నిర్మాణం,బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ శనివారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ,అభివృద్ధి పనులను ప్రణాళిక ప్రకారం చేపట్టి,వేగవంతంగా,నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన పురోగతిని అధికారులను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు.అధికారులు సమన్వయంతో పని చేయాలని,నిర్మాణ ప్రక్రియలో జాప్యం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు.ఆలయ విస్తరణ,అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేందుకు మరింత మంది కూలీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ గడువులోగా ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేసేలా చూడాలని,సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఇట్టి సమావేశంలో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి,ఎస్ఈ భీమ్లా నాయక్, ఆలయ ఈవో రమాదేవి, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య,మోతిలాల్ స్థపతి,సూర్యనారాయణ మూర్తి,తదితరులు ఉన్నారు.




## మంత్రి కొండ సురేఖ ఆత్మ విమర్శ చేసుకోవాలి

- ○ రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా పదవిని అనుభవిస్తూనే..
- ○ ఆమె కూతురు కొండ సుస్మిత సీఎంపై చేస్తున్న వ్యాఖ్యలను మంత్రి సురేఖ ఖండించకపోవడం విచారకరం..
- ○ రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :** హైదరాబాదులోని అసెంబ్లీ సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద సహచర ప్రభుత్వ విప్ లు, ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ విలేకరుల సమావేశం మాట్లాడారు.కూతురు వాక్యాలతో తనకు సంబంధం లేదని మంత్రి కొండ సురేఖ బుకాయించడం సరికాదన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి చేసిన మిగతా 3లో

## కోర్టు డ్యూటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 22 (జనంసాక్షి) :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కోర్టు డ్యూటీ అధికారులతో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు సంబంధిత విధులు, పెండింగ్ కేసులు, సమన్లు, వారెంట్ల అమలు, పెండింగ్ ట్రయల్ కేసులు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. సమన్లు జారీ, అమలు, కోర్టు వారెంట్ల అమలు, పెండింగ్ ట్రయల్ కేసుల పురోగతి, ఈ-పెట్టీ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, పరిష్కారమైన కేసుల వివరాలను సంబంధిత ఆన్‌లైన్ వ్యవస్థల్లో ఎప్పటికప్పుడు నమోదు చేయడం తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్లను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సూచించారు. ఈ-పెట్టీ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయడంతో పాటు, పరిష్కారమైన కేసుల వివరాలను సంబంధిత ఆన్‌లైన్ వ్యవస్థల్లో సక్రమంగా నమోదు చేయాలని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారులు తమ పరిధిలోని కోర్టు కేసులకు సంబంధించిన సమాచారాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, కోర్టు విధుల్లో సమర్థత, ఖచ్చితత్వం, సమయపాలన పాటించాలని సూచించారు. కోర్టు సంబంధిత ఇతర పనులను సమన్వయంతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు.

**నేషనల్ ఇంటెలిజెన్స్ గ్రిడ్ వినియోగం పై అవగాహన**

వారెంట్ల అమలులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం పై అధికారులకు అవగాహన కల్పించారు. నేషనల్ ఇంటెలిజెన్స్ గ్రిడ్ ద్వారా చట్టబద్ధంగా అందుబాటులో ఉన్న సమాచారాన్ని అవసరమైన సందర్భాల్లో సమర్థవంతంగా వినియోగించుకుని, వారెంట్ల అమలును మరింత సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు.

**రాబోయే లోక్ అదాలత్ పై ప్రత్యేక దృష్టి**

త్వరలో నిర్వహించనున్న లోక్ అదాలత్ నేపథ్యంలో పరిష్కరించదగిన కేసులను ముందుగానే గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. లోక్ అదాలత్ ద్వారా అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించేలా సంబంధిత అధికారులు, కోర్టు డ్యూటీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా కోర్టు డ్యూటీ అధికారులు, దర్యాప్తు అధికారులు, సంబంధిత సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని, కోర్టు సంబంధిత ప్రతి అంశాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సూచించారు.



# కుల,మత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు : మంత్రి





మంత్రి పొంగులేటి పరిశీలించారు. తక్షణమే పెండింగ్ పనులను పూర్తి చేయాలని కంట్రాక్టర్ ను ఆదేశించారు. నిధుల కొరత ఎంతమాత్రం లేదని, పనులు పూర్తి చేసిన 24 గంటల వ్యవధిలో బిల్లులు మంజూరు చేస్తామని అన్నారు. గుత్తేదారుతో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయించి, డబుల్ బెడ్ రూమ్ భవన సముదాయాన్ని స్వాధీనపర్చుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, సానిటేషన్ పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలన్నారు.

**లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ**

స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ కేటాయింపు పత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ భూపతి రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, గృహ నిర్మాణ సంస్థ ఎం.డీ గౌతమ్, కలెక్టర్ భవేష్ మిశ్రా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు తదితరులు ఈ సంరంభంలో భాగస్వాములు అయ్యారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, కులం, మతం, రాజకీయాలకు అతీతంగా, పట్టణం, గ్రామం, గూడెం, తండా అనే తేడా లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మొదటి విడతలో రాష్ట్రంలో 4.50 లక్షల ఇళ్ళను మంజూరు చేశామని, రెండవ విడతలో 2.5 లక్షల ఇళ్ళను, హైదరాబాద్ లో లక్ష ఇళ్ళను కలుపుకుని ఇప్పటివరకు మొత్తం 8 లక్షల ఇళ్ళను తమ ప్రభుత్వం పేదలకు అందిస్తోందని మంత్రి అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేసేంత వరకు విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కమీషన్ లకు ఆశపడి కాళేశ్వరం కట్టారు కానీ, పదేళ్ల కాలంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని మంత్రి పొంగులేటి ఆక్షేపించారు. గత ప్రభుత్వం ఒకవేళ ఏడాదికి రెండు లక్షల చొప్పున ఇండ్లు ఇచ్చి ఉంటే, నేడు తెలంగాణ రాష్ట్రంలో పేదలందరికీ సొంత ఇండ్లు సమకూరేవని అన్నారు. గత ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలిపోయిన, మొండి గోడలకే పరిమితమైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను సైతం పూర్తి చేసి, లబ్దిదారులకు కేటాయించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ నగరంలో ప్రస్తుతం 400 మంది లబ్దిదారులకు రెండు పడక గదుల ఇళ్ళను పంపిణీ చేస్తున్నామని, వారం పది రోజుల్లో మరో 300 మందికి అందజేస్తామని అన్నారు. ఇళ్ళ కేటాయింపులు పూర్తి పారదర్శకంగా జరిగేలా, అర్హులైన వారికే దక్కేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. పట్టణాలు, నగరాలలో ఇళ్ళ స్థలాలు లేని నిరుపేదల కోసం హైదరాబాద్ తరహాలోనే ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్ నగరంలో హౌసింగ్ బోర్డుకు చెందిన నాగారం నిర్మితి కేంద్రం వద్ద ప్రయోగాత్మకంగా ఇందిరమ్మ టవర్స్ నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించామని తెలిపారు. వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించామన్నారు.గత ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలతో 8.20లక్షల కోట్ల రూపాయల అప్పుల భారంలో రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ, ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను వర్తింపజేయడమే సంకల్పంగా తమ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రూపాయి ఖర్చు లేకుండా పేదలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని అన్నారు. పూర్తి పారదర్శకంగా, అర్హత ప్రాతిపదికన పేదలకే ఇళ్లు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, వారి పేరిటే ఇందిరమ్మ ఇండ్లు, ఇతర సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలని అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా బోధన జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రాధాన్యతా క్రమంలో అమలు చేస్తున్నామని, ఇందులో భాగంగానే ఏడాది కాలంలోనే మొదటి విడత కింద 4.50లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని వివరించారు. ఓ వైపు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు సమాంతరంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. అయినప్పటికీ, ప్రతిపక్షాలు పసలేని ఆరోపణలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. ప్రజలు వాస్తవాలను గమనించాలని, సంక్షేమాభివృద్ధికి పాటుపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలవాలని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ కోరారు. ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ భూపతి రెడ్డిలు మాట్లాడుతూ, డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ పట్ల హర్షం వెలిబుచ్చారు.మంత్రి వెంట సీ.పీ సాయి చైతన్య, డీ.ఆర్.ఓ గీత, ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

# శక్తి స్కీమ్ ,జీవో 97ను వెంటనే రద్దు చేయాలి

## పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

### పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్షులు ఆర్.గౌతం కుమార్,నగర అధ్యక్షులు సిర్రం పవన్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 జనంసాక్షి :**

తెలంగాణ ప్రభుత్వం పాలిటెక్నిక్ డిప్లమా కాలేజీలను మరియు ఐటిఐ కాలేజీలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ లేదా శక్తి ఫ్రేమ్ వర్క్ కింద విలీనం చేయడాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్షులు ఆర్.గౌతం కుమార్, నిజామాబాద్ నగర అధ్యక్షులు సిర్రం పవన్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులతో కలిసి పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 97 ను తీసుకువచ్చి ప్రభుత్వ సాంకేతిక విద్యను ప్రైవేట్ పరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని, పేద మధ్యతరగతి విద్యార్థులు సాంకేతిక విద్యకు దూరం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, వెంటనే ప్రభుత్వం ఇచ్చిన జీవోను వెనక్కి తీసుకోవాలని , పాలిటెక్నిక్ డిప్లమా ద్వారా ఈసెట్ ద్వారా బీటెక్ రెండో సంవత్సరం లో ప్రవేశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నగర నాయకులు మహేష్, హరికృష్ణ, ప్రమోద్,వంశి,శ్రావణ్,బీరప్ప తదితరులు పాల్గొన్నారు.







# రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి 157వ జయంతి వేడుకలు నిర్వహించిన రెడ్డి సంఘం సభ్యులు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 జనం సాక్షి :**

రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి 157 వ జయంతి ని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి నగర రెడ్డి సంఘం సభ్యులు. పులా మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన స్ఫూర్తిగా ముందుకు వెళ్తామని పులా మాలలు వేసిన అనంతరం రెడ్డి సంగం నగర అధ్యక్షుడు గాధరి సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి 1869?1953 హైదరాబాద్ సంస్థానంలో ప్రముఖ పోలీసు అధికారి,సామాజిక సంస్కర్త, విద్యావేత్తగా గుర్తింపు పొందారు. ముఖ్యంగా హైదరాబాద్ నగర కోత్వాల్‌గా పనిచేసిన కాలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక, విద్యా రంగాల్లో విశేష సేవలు అందించారు.పోలీసు వ్యవస్థలో సంస్కరణలు హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలను మెరుగుపరిచి, పోలీసు వ్యవస్థను క్రమబద్ధీకరించడంలో కీలక పాత్ర పోషించారు.

విద్యకు ప్రోత్సాహం: వెనుకబడిన వర్గాలు, ముఖ్యంగా బాలికలకు విద్య అందించేందుకు కృషి చేశారు.బాలికల విద్య: మహిళా విద్య ప్రాధాన్యతను గుర్తించి, బాలికల కోసం విద్యాసంస్థల ఏర్పాటుకు ప్రోత్సాహం అందించారు.రెడ్డి హాస్టల్ స్థాపన హైదరాబాద్‌లో విద్యార్థులకు వసతి, విద్యా సౌకర్యాలు కల్పించేందుకు రెడ్డి హాస్టల్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు.సామాజిక సంస్కరణలల్లో బాల్యవివాహాలు, నిరక్షరాస్యత వంటి సామాజిక సమస్యలను తగ్గించేందుకు ప్రజల్లో చైతన్యం కల్పించారు.విద్యార్థులకు ప్రోత్సాహంలో పేద, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేలా సహాయం చేశారు.విద్య, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత ద్వారా సమాజ అభివృద్ధికి మార్గం చూపారు.ఆయన గొప్పతనం రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి సేవలు కేవలం ఒక పోలీసు అధికారిగా మాత్రమే పరిమితం కాలేదు. "విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యం" అనే ఆలోచనతో పనిచేసిన దూరదృష్టి కలిగిన సామాజిక సంస్కర్తగా ఆయనకు ప్రత్యేక స్థానం సంపాదించారని నగర అధ్యక్షుడు గాధరి సంజీవ్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, సాయి రెడ్డి,శేఖర్ రెడ్డి, గంగారెడ్డి, నల్ల సుభాష్ రెడ్డి,జగన్ రెడ్డి,బేటి రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,అన్నం సతీష్ రెడ్డి, రాజేందర్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి, అన్నం సురేందర్, శాతవాహన గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# మంత్రి పర్యటన సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ముందస్తు అరెస్టు.



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 జనంసాక్షి :**

నిజామాబాద్ జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా ముందస్తుగా నిజామాబాద్ నగరంలో ఉదయం పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ను అరెస్ట్ చేసి 4 టౌన్ కు తరలించారు.ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థి ఉద్యమాన్ని అణచడానికి, విద్యార్థుల సమస్యలపై మాట్లాడకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధం విధిస్తుందని, గత వారం రోజులుగా పాలిటెక్నిక్ విద్యార్థులు విద్యార్థి సంఘాలు సాంకేతిక విద్యను ప్రవేట్ పరం చేయొద్దని ప్రొటెస్ట్ చేస్తున్నారని, పేద విద్యార్థులకు ఉన్నత చదువును దూరం చేసే విధానాలను మానుకోవాలని అన్నారు, వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించలనీ , వెంటనే జీవో నెంబర్ 97 ను తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య



**పిట్లం ఆగస్టు 22(జనం సాక్షి) క్రైమ్**

పిట్లం మండల పరిధిలోని గోద్మేగాం గ్రామానికి చెందిన కొండని రవీందర్ (22) తండ్రి లక్ష్మయ్య మద్యానికి బానిసై చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక ఎస్ ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం కొండని రవీందర్ కొన్నేళ్లుగా మద్యానికి బానిసై కూలి పని చేసుకుంటూ ఇంటి వద్ద ఉంటున్నాడు. మద్యం అలవాటు మానుకోవాలని పలుసార్లు కుటుంబ సభ్యులు చెప్పిన పట్టించుకోలేదు. తన కూలి చేసిన డబ్బులు కూడా సరిపోకపోవడంతో ఇంట్లో తన తల్లి ఆయన శాంతవ్వ నీ డబ్బులు అడగగా నా దగ్గర లేవు అని చెప్పినందుకు నాకే డబ్బులు ఇవ్వవా అని తల్లితో గొడవపడి శుక్రవారం నాడు గ్రామ శివారులో గల చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లి అయినా కొండని శాంతవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

# జూనియర్ అసిస్టెంట్ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలి..

◆ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి డిమాండ్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి కాలరీస్ కంపెనీలో జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్?ఎఎ పోస్టుల నియామక ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) తరపున సింగరేణి యాజమాన్యానికి అధికారికంగా లేఖ రాశామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి తెలిపారు.
జూనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి సంబంధించి 14-03-2024న సర్క్యులర్ నం. సి ఆర్ పి/పి ఆర్/ఆర్/2024/276 ద్వారా అంతర్గత అభ్యర్థుల కోసం నియామక నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ, ఇప్పటివరకు నియామక పరీక్ష నిర్వహించకపోవడంపై బీఎంఎస్ తరపున యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నోటిఫికేషన్ జారీ చేసి దాదాపు రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా ప్రక్రియ ముందుకు సాగకపోవడం వల్ల అభ్యర్థుల్లో నిరాశ నెలకొందని పేర్కొన్నారు. సింగరేణిలోని నైని సహా పలు కార్పొరేట్ డివిజన్లు, ఉత్పత్తి ప్రాంతాల్లో క్లరికల్ సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని కుమారస్వామి తెలిపారు. సిబ్బంది కొరత కారణంగా జనరల్ అసిస్టెంట్లతో క్లరికల్ విధులు నిర్వహింపజేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.
దీంతో పిట్ కార్యాలయాలు, సైట్ కార్యాలయాలు, కార్పొరేట్ కార్యాలయాల్లో పరిపాలనా పనులపై ప్రభావం పడటంతో పాటు పనుల్లో జాప్యం జరుగుతోందని తెలిపారు. ఇప్పటికే విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులపై అదనపు పని భారం పడుతోందని, ఇది ఉద్యోగుల పని సామర్థ్యం, పనుల నాణ్యతపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు.జూనియర్ అసిస్టెంట్ నియామక పరీక్షను ఎటువంటి జాప్యం లేకుండా వెంటనే నిర్వహించి, అంతర్గత అభ్యర్థుల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని బీఎంఎస్ లేఖ ద్వారా యాజమాన్యాన్ని కోరింది. అదే సమయంలో సింగరేణిలోని ప్రస్తుత క్లరికల్ సిబ్బంది ఖాళీలను సమగ్రంగా గుర్తించి, అవసరమైన పోస్టులకు అంతర్గత, బాహ్య అభ్యర్థుల ద్వారా కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలని కూడా కోరినట్లు కుమారస్వామి తెలిపారు.సింగరేణి సంస్థలో పరిపాలనా వ్యవస్థ సజావుగా



కొనసాగేందుకు అవసరమైన క్లరికల్ సిబ్బందిని తక్షణమే నియమించి, ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులపై ఉన్న అదనపు పని భారాన్ని తగ్గించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.బీఎంఎస్ లేఖతో మరోసారి జూనియర్ అసిస్టెంట్ నియామక ప్రక్రియను యాజమాన్యం వేగవంతం చేసి, ఉద్యోగులు మరియు అభ్యర్థుల సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని వడ్డేపల్లి కుమారస్వామి కోరారు.

# మంత్రి కొండ సురేఖ ఆత్మ విమర్శ చేసుకోవాలి

వీరోచిత పోరాటం ఫలితంగా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల త్యాగాల ఫలితంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలకమైన మంత్రి పదవిని కట్టబెడితే ఆ పదవిని అనుభవిస్తూనే మరోవైపు ముఖ్యమంత్రిపై, ఆయన సోదరులపై కొండ సురేఖ కుటుంబం విమర్శలకు దిగడం పట్ల ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. నిద్రాహారాలుమాని సుశిక్షితులైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేసిన కష్టార్జితం వల్ల, మరోవైపు ఎన్నో అవమానాలు, నిర్బంధాలను, కఠినమైన జైలు జీవితాలను అనుభవించిన రేవంత్ రెడ్డి వల్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నగ్నసత్యాన్ని ఎవరు కాదనలేరన్నారు. ఎంతోమంది అర్హులు ఉన్నప్పటికీ సీనియర్ నాయకురాలిగా గుర్తించి బీసీ మహిళగా క్యాబినెట్ మంత్రిగా కొండ సురేఖకు అవకాశం కల్పిస్తే, ఆమె చేసే రాజకీయం చూస్తుంటే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల మనసులు ఎంతగానో గాయపడుతున్నాయని ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ఆవేదన వ్యక్తం చేశారు. కూతుర్లు, కుమారులు చేసే పనులకు తల్లిదండ్రులు బాధ్యత వహించడం సహజమనే కనీస సాంప్రదాయాలకు కొండా సురేఖ తిలోదకాలు ఇస్తోందని అన్నారు. అలాంటిది ఏకంగా సీఎం పైనే తీవ్రమైన విమర్శలకు దిగిన తన ఇంట్లోనే ఉంటున్న తన కూతురు వాక్యలను ఎందుకు ఖండించడం లేదని ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ సురేఖను ప్రశ్నించారు.



## కేంబ్రిడ్జ్ ప్రైమరీ చెక్‌పాయింట్‌లో అత్యుత్తమ ఫలితాలు

# సాధించిన ఎక్స్‌ప్లోరికా విద్యార్థులు

*ఎక్స్‌ప్లోరికా ప్రీమియం పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావు విద్యార్థులను సత్కరించి, కేంబ్రిడ్జి ధృవపత్రాల అందజేత*

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 22 (జనంసాక్షి) :**
మే 2026లో నిర్వహించిన కేంబ్రిడ్జ్ ప్రైమరీ చెక్‌పాయింట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జ్యోతినగర్ - కరీంనగర్ ఎక్స్‌ప్లోరికా ప్రీమియం స్కూల్ విద్యార్థులను, ఫలితాలు విడుదలైన సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది.విద్యార్థులు ఇంగ్లీష్ , గణితం, సైన్స్ విభాగాల్లో అద్భుతమైన ఫలితాలు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. అంతర్జాతీయ స్థాయిలో ఎక్స్‌ప్లోరికా విద్యార్థులు సాధించిన స్థానాలు సైన్స్ - 30వ స్థానం, గణితం - 32వ స్థానం, ఇంగ్లీష్ - 32వ స్థానం లలో మూడు విభాగాల్లోనూ 100 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సత్కార కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావు విద్యార్థులను ఘనంగా సత్కరించి, వారి అత్యుత్తమ ప్రతిభకు గుర్తింపుగా కేంబ్రిడ్జ్ నుంచి అందిన ధృవపత్రాలను వారికి అందజేశారు. పాఠశాల డైరెక్టర్లు రష్మిత, అనుకర్ రావు, ప్రసూన, వి.యు.ఎం. ప్రసాద్, రాకేష్, ప్రాచి, వినోద్ రావు, ప్రిన్సిపాల్ శర్మిష్ఠ విద్యార్థులను అభినందిస్తూ, వారి కృషి, పట్టుదల, ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. తమ పిల్లలు అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి సత్కారం పొందడం పట్ల తల్లిదండ్రులు ఎంతో ఆనందం, గర్వాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థుల విజయానికి పాఠశాల అందిస్తున్న ప్రోత్సాహం, సహకారాన్ని వారు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించింది. కేంబ్రిడ్జ్ ప్రైమరీ చెక్‌పాయింట్‌లో సైన్స్‌లో 30వ స్థానం, గణితంలో 32వ స్థానం, ఇంగ్లీష్‌లో 32వ స్థానం సాధించడంతో పాటు, మూడు విభాగాల్లోనూ 100 శాతం ఫలితాలు సాధించడం ఎక్స్‌ప్లోరికా కుటుంబం మొత్తానికి గర్వకారణమైన విషయమని పేర్కొంది. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దడమే ఎక్స్‌ప్లోరికా ప్రీమియం స్కూల్ లక్ష్యమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఎక్స్‌ప్లోరికా ప్రీమియం స్కూల్ విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి, పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.




# నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి..

- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేడర్ క్లాసులు శనివారం ప్రారంభం అయ్యాయి.ఈ క్లాసులను జిల్లా కార్యదర్శి ఎర్రబెల్లి ముత్యంరావు ప్రారంభించారు.మొదటి పూట క్లాసు " భారత కార్మికోద్యమ చరిత్ర - సిఐటియు విశిష్టత" ఈ అంశం మీద సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ క్లాస్ బోధించడం జరిగింది.ఈ క్లాసులకు జిల్లా నలుమూలల నుండి సిఐటీయూ క్యాడర్ ప్రతినిధులుగా హాజరు కావడం జరిగింది. కూరపాటి రమేష్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను పెట్టబడదారులకు, కార్పొరేట్ వ్యక్తులకు, భూస్వాములకు తాకట్టు పెట్టారని అన్నారు. అంతేకాకుండా దేశంలోని సంపదను కూడా వారికే అప్ప చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని మాట్లాడుతుంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం లేబర్ కోడ్ల అమలు కోసమే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఢిల్లీలోనేమో కార్మిక హక్కులు కాపాడాలి అంటారు. ఈ క్లాసుల్లో ప్రిన్సిపాల్ గా సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి వ్యవహరించగా జిల్లా కోశాధికారి ఎం రామాచారి, ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, సహాయ కార్యదర్శులు ఎస్ రవీందర్, జి జ్యోతి, వనజరాని, జిల్లా కమిటీ సభ్యులు జీ లక్ష్మారెడ్డి, తుంగపిండి మల్లేష్, బి గణేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన జిల్లా పోలీసు సంఘం కార్యవర్గానికి ఘన సన్మానం: సీఐ నిరంజన్ రెడ్డి





**కరీంనగర్, క్రైమ్ ఆగస్టు 22(జనంసాక్షి) :**
పోలీసుల సంక్షేమం కోసం కరీంనగర్ జిల్లాలో నూతనంగా పోలీసు సంఘం కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. నూతనంగా ఎన్నికైన జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు ఏ. సతీష్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు శైలజ, పీసీ, ఎం.డి. అఫ్జల్, పీసీ తదితర కార్యవర్గ సభ్యులు ఈరోజు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ నిరంజన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సీఐ నిరంజన్ రెడ్డి నూతనంగా ఎన్నికైన జిల్లా పోలీసు సంఘం కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం నూతనంగా ఏర్పాటైన పోలీసు సంఘానికి తన పూర్తి సహాయ సహకారాలు, మద్దతు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎదురవుతున్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు పోలీసు సంఘం కృషి చేయాలని సీఐ సూచించారు. ముఖ్యంగా పోలీసు సిబ్బందికి మెరుగైన వైద్య సదుపాయాలు, వారి పిల్లల విద్యకు సంబంధించిన సమస్యలు, ఇతర సంక్షేమ అంశాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వానికి నివేదించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.నూతనంగా ఎన్నికైన పోలీసు సంఘం కార్యవర్గం పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందనే ఆశాభావాన్ని సీఐ నిరంజన్ రెడ్డి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మొత్తం నూతనంగా ఎన్నికైన జిల్లా పోలీసు సంఘం కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించి అభినందించారు.

# వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో వరి పంట సాగుపై అవగాహన సదస్సు

**మల్లాపూర్ ఆగస్టు22 ( జనంసాక్షి)**
మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో వరి పంట సాగుపై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా సుద్దాల భూమ సాహెబ్ యొక్క పరి పొలంలో డ్రోన్ సహాయంతో నానో యూరియా నానో డిఏపి పిచికారిపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించరు . ఈ కార్యక్రమంలో కోరుట్ల డివిజన్ అధికారి దండ రమేష్ మాట్లాడుతూనానో యూరియా/నానో డి ఏ పి ను సంప్రదాయ యూరియా లేదా డి ఏ పి కు పూర్తిగా ప్రత్యామ్నాయంగా కాకుండా, సిఫార్సు చేసిన మోతాదులు మరియు పంట దశ ప్రకారం సమతుల్య ఎరువుల నిర్వహణలో భాగంగా ఉపయోగించడం మంచిది.ఆకులపై పిచికారీ చేయడం ద్వారా మొక్కలు త్వరగా గ్రహిస్తాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరేష్ ఉపసర్పంచ్ పోతయ్య కోరుట్ల డివిజన్ ఆత్మ చైర్మన్ వాకిటి భూమారెడ్డి వ్యవసాయ అధికారి



లావణ్య వ్యవసాయ విస్తరణ అధికారి వైష్ణవి వినీత రంజిత్ వంశీ గజానంద్ ఆత్మ ఎటిఎం అనిల్ కుమార్ రైతులు లింగారెడ్డి సంజీవ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువగా..

# జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలి..

- గ్రామాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలి
- దొంగతనాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ..



**గంభీరావుపేట, ఆగస్టు 22, జనంసాక్షి:** ప్రజలకు మరింత చేరువగా ఉంటూ జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ.. సిబ్బంది నిర్వహించిన ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్‌ను పరిశీలించి అభినందించారు. అనంతరం స్టేషన్‌లో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించారు. ప్రజలకు అందుతున్న పోలీసు సేవలపై ఆరా తీసిన ఎస్పీ.. కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు బాగుందని అభినందించారు. పోలీస్ స్టేషన్లలో డేటా నమోదు, దర్యాప్తు ప్రక్రియలో పారదర్శకత, నేరాల నియంత్రణ లో సాంకేతికత వినియోగానికి సీసీటీఎన్ఎస్‌లో అందుబాటులోకి వస్తున్న అధునాతన సాంకేతిక పద్ధతులను సిబ్బంది సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిరంతరం సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. దొంగతనాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ దొంగతనాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని, దొంగతనం కేసుల ఛేదనపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించి నేరస్తులను త్వరగా గుర్తించడంతో పాటు రికవరీ శాతాన్ని పెంచాలని సూచించారు. బాధితుల సొత్తును వీలైనంత త్వరగా తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం**

స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో రాత్రి సమయాల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని ఎస్పీ సూచించారు. డయల్?112కు ఫోన్ వచ్చిన వెంటనే పెట్రోలింగ్, బ్లూ కోల్ట్ సిబ్బంది సంఘటనా స్థలానికి వేగంగా చేరుకుని బాధితులకు తక్షణ సహాయం అందించాలని ఆదేశించారు. అనుమానితులు, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచి తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠినంగా వ్యవహరించాలని, ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఎస్పీ తెలిపారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా గ్రామాలు, విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఎస్పీ వెంట డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ వెంకటేష్, ఎస్ఐ శ్రీకాంత్‌తో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.





## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన పిఏసిఎస్ చైర్మన్

**ఇల్లంతకుంట ఆగస్టు 22(జనంసాక్షి )** ఇల్లంతకుంట మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో గౌరవ మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేసిన పిఏసిఎస్ చైర్మన్ వెంకట రమణారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ రేషన్ కార్డుల పంపిణీ ద్వారా నిరుపేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మామిడి రాజు, ఉపసర్పంచ్ అవినాష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కనకరాజు, మాజీ సర్పంచ్ మంద సుశీల-లింగం, పంచాయతీ సెక్రెటరీ,వార్డ్ మెంబర్లు, అధికారులు లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చివరి మెడికల్ బోర్డులో నైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

**టీబీజీకేఎస్ ఆర్జీ-2 ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, కేంద్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి**




**8వ కాలనీ(జనంసాక్షి) ఆగస్టు 22:** సింగరేణి మెడికల్ బోర్డులో అర్హత కలిగిన ప్రతి కార్మికుడికి 100 శాతం మెడికల్ ఇన్వాల్యుయేషన్ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి గుర్తింపు పొందిన జాతీయ సంఘాల నాయకులు ఇప్పటివరకు కనీసం 20 శాతం మంది కార్మికులకు కూడా మెడికల్ ఇన్వాల్యుయేషన్ చేయలేక పోయారని టీబీజీకేఎస్ ఆర్జీ-2 ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ విమర్శించారు. 15 నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించకపోవడంతో అనేక మంది కార్మికులు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. వచ్చే నెలతో జాతీయ సంఘాల గుర్తింపు కాలపరిమితి ముగియనున్న నేపథ్యంలో, ప్రస్తుతం గుర్తింపు సంఘాలుగా కొనసాగుతున్న ఈ చివరి మెడికల్ బోర్డులోనైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకుని అర్హులైన కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను సైతం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మంది కార్మికులపై డిస్మిసల్ వంటి కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, యాజమాన్యం కార్మికులపై ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సమయంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కనీసం స్పందించక పోవడం బాధాకరమన్నారు.ఇకనైనా రాజకీయాలు, సొంత ప్రయోజనాల కోసం పనిచేయడం మానుకుని జాతీయ సంఘాల నాయకులు కార్మికుల పక్షాన ఆలోచించాలని సూచించారు. ఇచ్చిన హామీలను అమలు చేసి కార్మికులు, వారి కుటుంబాలకు న్యాయం చేయాలని ఐలి శ్రీనివాస్, కేంద్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## పాలిటెక్నిక్ విద్యను ‘శక్తి’లో విలీనం చేసే జీవో 97ను రద్దు చేయాలి

### యువజన విద్యార్థుల నాయకుల డిమాండ్

**గంభీరావుపేట, ఆగస్టు 22 జనం సాక్షి;** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యను లేబర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలోని ‘శక్తి’ (రాఉఃంఖఎ) స్కీమ్‌లో విలీనం చేస్తూ జారీ చేసిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని యువజన విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో యువజన విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యను ఐటీఐలు, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లతో కలపడం వల్ల డిప్లొమా కోర్సుల ప్రాముఖ్యత తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి విద్యార్థులపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ఫీజులు పెరగడంతో పాటు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు.పాలిటెక్నిక్ విద్య పూర్తిచేసిన విద్యార్థులకు ఉన్నత విద్యలో కొనసాగేందుకు ప్రస్తుతం ఉన్న అవకాశాలు కొనసాగాలని, కేవలం ఉద్యోగ అవసరాలకు సరిపోయే నైపుణ్య శిక్షణకు మాత్రమే పరిమితం చేయకూడదని అన్నారు. జీవో 97 అమలైతే పాలిటెక్నిక్ డిప్లొమా సర్టిఫికెట్లకు ఉన్న విలువ, గుర్తింపు తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పాలిటెక్నిక్ విద్యను యథావిధిగా సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య, ఉన్నత విద్యకు అవకాశాలు, స్కాలర్‌షిప్‌లు కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో యువజన విద్యార్థి నాయకులు ఏడబోయిన రత్నాకర్,చిలుక ప్రశాంత్, ఏగదండి అర్జున్, శ్యామ్ బాబు, అజ్మత్, భిక్షపతి, ఇరిగి సందీప్, గుండెల్లి కళ్యాణ్, దోసల శంకర్, బండి రాజు బండ రాజు కుడుకల తిరుపతి లు పాల్గొన్నారు.



## ఎరాజ్ పల్లి సర్పంచ్ దేవదాస్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా సంఘం అధ్యక్షుల ఎన్నిక

**బోధన్, ఆగస్టు 22 ( జనంసాక్షి ) :** ఏ రాజ్ పల్లి సర్పంచ్ ఐల దేవదాస్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలోని రెండు మహిళా సంఘం అధ్యక్షులతో పాటు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు గ్రామంలోని మొదటి మహిళా సంఘం అధ్యక్షురాలిగా కుప్పిర్యాల శిరీష, రెండవ సంఘం అధ్యక్షురాలుగా మిట్టపల్లి సంధ్యలను ఎన్నుకోవడం జరిగిందని సర్పంచ్ ఐల దేవదాస్ గౌడ్, సీసీ దీప వెల్లడించారు. ఈ కార్యక్రమంలో. సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ పవన్, సీసీ దీప, సిఏలు ఈశ్వరి, భూలక్ష్మి, సంధ్య మహిళలు పాల్గొన్నారు.

## టీఎన్జీవో చొప్పదండి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులుగా సత్యనారాయణ, నరేష్ పటేల్

**కరీంనగర్, క్రైమ్ ఆగస్టు 22(జనంసాక్షి ) :** టీఎన్జీవో చొప్పదండి యూనిట్ నూతన అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికలను జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి సంఘం లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో యూనిట్ అధ్యక్షుడిగా ఎ. సత్యనారాయణ, కార్యదర్శిగా కురకుల నరేష్ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కామ సతీష్ పటేల్, మాజీ కార్యదర్శి నలువాల గిరిధర్‌రావు, కోశాధికారి తిరుపతి, జిల్లా నాయకులు రాగి శ్రీనివాస్, రాజేష్, భరద్వాజ్, లవకుమార్, అస్గర్, కరుణాకర్, యూనిట్ నాయకులు ముజాహిద్, జనార్ధన్, ఖదీర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



### ఆల్ప్రాజోలం అక్రమ రవాణాదారులపై

# నిజామాబాద్ పోలీసుల ఉక్కుపాదం

○రూ.5.15 కోట్ల విలువైన ఆస్తులు జప్తు
○అంతర్రాష్ట్ర డ్రగ్ తయారీ, సరఫరా నెట్‌వర్క్‌పై పకడ్బందీ దర్యాప్తు
○జిల్లా పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య

**బోధన్, ఆగస్టు 22 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల అక్రమ తయారీ, రవాణా, సరఫరా మరియు విక్రయాలకు పాల్పడుతున్న వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతోందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య స్పష్టం చేశారు. ఈ మేరకు సీపీ ఆదేశాల మేరకు, బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్ పర్యవేక్షణలో బోధన్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. విజయ్ బాబు ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో అంతర్రాష్ట్ర ఆల్ప్రాజోలం తయారీ, సరఫరా నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు. బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆల్ప్రాజోలం తయారీ, సరఫరాకు పాల్పడుతున్న ఐదుగురు అంతర్రాష్ట్ర డ్రగ్ స్మగ్లర్లపై క్రైమ్ నెంబర్.148/2025గా ఎన్డిపిఎస్ చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి వారిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. వారి వద్ద నుంచి సుమారు 2.5 కిలోల ఆల్ప్రాజోలం, దాని విలువ సుమారు రూ.25 లక్షలు, స్కోడా కారు (ఎంహెచ్-14-హెచ్డీ -7889), 8 మొబైల్ ఫోన్లు, రూ.2.50 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వివరించారు.

**మహారాష్ట్రలో అక్రమ ఆల్ప్రాజోలం తయారీ కేంద్రం గుర్తింపు**

కేసు దర్యాప్తులో భాగంగా నిందితులను పోలీస్ కస్టడీలోకి తీసుకుని విచారించగా ఆల్ప్రాజోలం తయారీ, సరఫరాకు సంబంధించిన కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు బోధన్ రూరల్ సీఐ డి. విజయ్ బాబు ఆధ్వర్యంలో సుమారు 15 మంది పోలీసు సిబ్బందితో ప్రత్యేక బృందం మహారాష్ట్రకు వెళ్లి వారం రోజుల పాటు విస్తృతంగా దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో మహారాష్ట్రలోని సతారా పారిశ్రామిక ప్రాంతంలో, "సూర్య ప్రభ ఫార్మా కెమ్" పేరుతో ఎరువుల తయారీ కోసం అనుమతులు పొంది, అక్రమంగా ఆల్ప్రాజోలం తయారు చేస్తున్న ఫ్యాక్టరీని గుర్తించారు. అక్కడ నిర్వహించిన సోదాల్లో సుమారు 30 కిలోల ఆల్ప్రాజోలం, దాని విలువ సుమారు రూ.3 కోట్లు, అక్రమంగా సంపాదించిన రూ.12 లక్షల నగదు, ఒక ఫోర్డ్ కారును స్వాధీనం చేసుకుని, అక్రమంగా నిర్వహిస్తున్న ఫ్యాక్టరీని సీజ్ చేశారు. డ్రగ్ డబ్బుతో కూడబెట్టిన రూ.5.15 కోట్ల ఆస్తులపై జప్తు చర్యలు డ్రగ్ అక్రమ రవాణాలో నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు, వారు మాదకద్రవ్యాల అక్రమ వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులను గుర్తించి జప్తు చేయడంపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలో మహారాష్ట్రలోని పూణే, సతారా, అహ్మద్‌నగర్ జిల్లాల్లో సంబంధిత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు, తహశీల్దార్ కార్యాలయాలను సంప్రదించి నిందితులు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన స్థిర, చర ఆస్తుల వివరాలను సేకరించారు. నిందితులు ఎ1అమర్‌సింగ్, ఎ2 బసవరాజ్, ఏ5 లక్ష్మణ్ గౌడ్ వారి కుటుంబ సభ్యులు ఆల్ప్రాజోలం అక్రమ విక్రయాల ద్వారా సంపాదించిన ఆస్తులను గుర్తించారు. ప్రభుత్వ విలువల ప్రకారం సుమారు రూ.5.15 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించగా, బహిరంగ మార్కెట్‌లో వాటి విలువ మరింత ఎక్కువగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు 9.06 ఎకరాల వ్యవసాయ భూమి, 1,370 చదరపు గజాల ఖాళీ స్థలాలు, ఒక కెమికల్ ఫ్యాక్టరీ, 4 నాలుగు చక్రాల వాహనాలు, 2 ద్విచక్ర వాహనాలు బ్యాంకు ఖాతాల్లో ఉన్న సుమారు రూ.27 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల అక్రమ ఆస్తులను పూర్తిగా గుర్తించి, సంబంధిత అధికారుల ద్వారా జప్తు చేయడానికి సుమారు ఒక సంవత్సరం పాటు నిరంతర దర్యాప్తు, న్యాయపరమైన ప్రక్రియ కొనసాగింది.



**సాంకేతిక పరిజ్ఞానంతో కీలక ఆధారాల సేకరణ**

ఈ కేసు దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసులు సమర్థవంతంగా వినియోగించారు. నేరానికి సంబంధం ఉన్న సుమారు 20 మంది వ్యక్తుల మొబైల్ ఫోన్ సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి, దర్యాప్తుకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించారు. ఆల్ప్రాజోలం తయారీ కేంద్రాన్ని గుర్తించడం నుంచి డ్రగ్ నెట్‌వర్క్‌ను ఛేదించడం, అక్రమంగా సంపాదించిన ఆస్తులను గుర్తించడం, వాటిపై జప్తు చర్యలు తీసుకునే వరకు సుమారు 15 మంది పోలీసు సిబ్బంది చేసిన నిరంతర కృషి ఫలితంగానే ఈ చర్యలు సాధ్యమయ్యాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. డ్రగ్ నెట్‌వర్క్‌పై ఆర్థిక దర్యాప్తు కూడా కొనసాగుతుంది. డ్రగ్ అక్రమ రవాణాలో పాల్గొనే వ్యక్తులను అరెస్ట్ చేయడం మాత్రమే కాకుండా, మాదకద్రవ్యాల ద్వారా అక్రమంగా సంపాదించిన ఆస్తులను గుర్తించి జప్తు చేయడం ద్వారా డ్రగ్ మాఫియాకు ఆర్థికంగా కూడా గట్టి దెబ్బ కొట్టే విధంగా చర్యలు కొనసాగిస్తామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన బోధన్ రూరల్ సీఐ డి. విజయ్ బాబు మరియు పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.



## ఘనంగా రాజాబహదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహ ఆవిష్కరణ

**ముస్తాబాద్ ఆగస్టు 22 (జనంసాక్షి)**

మహిళల విద్య కోసం, సమాజ సేవాకోసం,విశేష కృషి చేసిన రాజాబహదూర్ వెంకట రామిరెడ్డి విగ్రహ ఆవిష్కరణ ను శనివారం ముస్తాబాద్ లో మండల రెడ్డి సంఘం అధ్యక్షులు కుంబాల మల్లారెడ్డి ఆధ్వర్యములో రాజాబహా దూర్ వెంకటరామిరెడ్డి విగ్రహన్ని బిఆర్ఎస్ నాయకులు తాటిపత్రి జీవన్ రెడ్డి ఆవిష్కరించారు.అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళు లు అర్పించారు.ఎఎంఆర్ గార్డెన్ లో నిర్వహించిన సభలో ముఖ్య అతిథులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ కలిసి వుంటే కలదు సుఖం అనే నానుడి నేడు ప్రతి ఒక్కరు ఆచరిస్తే సాధించనిది ఎది వుండదని పేర్కొన్నారు.సమాజములో ఎవరికి ఆపద వచ్చినా ముందుడేది రెడ్డి సామాజిక వర్గమేనని అన్నారు.రెడ్డిలకు అత్యంత ప్రాధాన్యత వుందని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసింది రెడ్డి సామాజిక వర్గమేనని కొనియాడారు.ముస్తాబాద్ మండలములో వివిధ గ్రామాల నుండి విచ్చేసిన రెడ్డి సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమములో సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మాజీ జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు కన మేని చక్రధర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,ఉప సర్పంచ్ విజయ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల బాల్ రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ కొండము రాజిరెడ్డి,రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణరెడ్డి,మండల దొమ్మ రవీందర్ రెడ్డి, ఎద్దండి నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, కరెడ్ల సుధాకర్ రెడ్డి, కరెడ్ల బాల్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి,నరసింహ రెడ్డి, శ్రీనివాస రెడ్డి,కొండల్ రెడ్డి,మంద బాల్రెడ్డి,వెంకట్ కరెడ్ల తిరుమలరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# విధులకు ఆటంక పరచిన ఇద్దరిపై కేసు నమోదు

**బోధన్, ఆగస్టు 22 ( జనంసాక్షి ) :**

బోధన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 21వ తేదీ రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో కోప్పర్గ గ్రామానికి చెందిన రమొల్ల సాయిలు, బండారు వినయ్ లు ఇద్దరు డాక్టర్‌తో గొడవ పడుతూ వారి విధులకు ఆటంకం పరిచినందుకు వారిపై కేసు నమోదు చేసినట్లు బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ శనివారం తెలిపారు. వైద్యుల విధులకు అడ్డంకి కలిగిస్తున్నారని సమాచారం రాగా. ఆ సమయంలో రాత్రి బ్లూకోల్ట్స్ విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు వెంటనే ఆసుపత్రికి చేరుకోవడం జరిగిందన్నారు. డాక్టర్స్ కి,రోగులకు ఇబ్బంది కలిగిస్తున్న ఆ ఇద్దరిని సముదాయించేందుకు పోలీసులు ప్రయత్నించగా, వారు వినకుండా ప్రవర్తించారు. దీంతో పోలీసులు వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకురాగా మార్గమధ్యంలో సదరు వ్యక్తులు పోలీసులతో గొడవపడి దాడి చేశారు. అట్టి దాడి లో కానిస్టేబుల్ కి గాయాలు తగిలినవి, అట్టి ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బందిపై దాడులకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని పట్టణ సీఐ వెంకటనారాయణ హెచ్చరించారు.



# కౌశిక్ రెడ్డి అబద్ధపు ప్రచారాలు మానుకో..

## హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు

**వీణవంక ఆగస్టు 22 (జనంసాక్షి)**

వీణవంక కౌశిక్ రెడ్డి అబద్ధ ప్రచారాలు మానుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు అన్నారు. మండలం లోని దేశాయిపల్లి గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూడబుల్ బెడ్ రూం ఇళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని,గత ప్రభుత్వంలో మంత్రులుగా,ఎమ్మెల్సీగా,విప్ గా ఉన్నా కూడా చేయలేని పనిని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిగా ఉండి చేసి చూపెట్టామని వాటి మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయించామని అన్నారు.అబద్ధాలు ప్రచారం చేయడంలో కౌశిక్ రెడ్డి ముందుంటాడని, ఇప్పటికే లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు.పేదల మీద చిత్త శుద్ధి ఉంటే ఎమ్మెల్సీ గా ఉన్న సమయంలో లబ్ధిదారులకు ఇండ్లు ఎందుకు పంచలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**విదేశీ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డిని ఆపడం బీజేపీ కుట్ర..**



తెలంగాణలో చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు వెళ్తే దానికి అనుమతి ఇవ్వకపోవడం రాజకీయ కుట్రగా అభివర్ణించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో విద్యా శాఖ మంత్రిగా అక్కడ విద్యాసంస్థలు సందర్శించి విద్యార్థులకు ఇప్పుడు అందిస్తున్న విద్యతో పాటు ఇంకా మెరుగైన మౌలిక వసతులు అందించేలా కృషి చేస్తే తెలంగాణ విద్యాసంస్థ దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుందని భయంతో ఆపేశారని,ఇది బీజేపీ పార్టీకి తగదని హెచ్చరించారు.ఇలాంటి కుట్రలకు భయపడే లేదని విద్యార్థుల భవిష్యత్ కోసం పాటుపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి,ఎండి సాహెబ్ హుస్సేన్,చిన్నల ఐలయ్య యాదవ్,గంగాడి తిరుపతిరెడ్డి,మండల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,జడల శ్రీకాంత్,చంద్రమౌళి,అందె శ్రీమతి కుమార్,డైరెక్టర్లు మాదాసి సునీల్,శ్రీపతి రెడ్డి,ఎండి రషీద్, నాయకులు పంజాల సతీష్,నల్ల కొండల్ రెడ్డి,కంకణాల జగదీశ్వర్ రెడ్డి, చొక్కా రావు,మధుకర్ రెడ్డి,మోటం శ్రీనివాస్,ఉపేందర్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు గ్రామ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే సీఎంఆర్ఎఫ్ చెక్కులు బాధితులకు అందజేత

## హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు

**వీణవంక ఆగస్టు 22(జనం సాక్షి)**
వీణవంక మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు బాధితులకు గ్రామాలలో ఇంటి వద్దకు వెళ్లి చెక్కులు నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం అందజేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు ఆర్థికంగా కొంతమేర ఊరట కలిగిస్తున్నాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు అన్నారు.వీణవంక మండలంలోని17 గ్రామాల్లో 50 చెక్కులు సుమారు 19 లక్షల 50 వేల రూపాయల విలువ గల సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం రోజున లబ్ధిదారులకు ఇంటి వద్ద అందజేశారు.వారు మాట్లాడుతూ ఇంటింటికి వెళ్తున్న క్రమంలో ఆపద కష్టం సమయంలో మమ్ముల్ని ఆదుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపుతూ తమ సంతోషాన్ని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా లబ్ధిదారులకు అందజేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని వారన్నారు.



అంతేకాకుండా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందజేశామని, రెండో విడతలో అర్హులైన లబ్ధిదారులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు.ఇంతే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రతి రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారుల కుటుంబానికి ఒకేసారి మూడు నెలల సన్న బియ్యం అందజేశారని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు ఎండి సాహెబ్ హుస్సేన్,కర్ర భగవాన్ రెడ్డి,చిన్నాల ఐలయ్య యాదవ్, గంగాడి తిరుపతి రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వావిలాల సత్య నారాయణ, సర్పంచులు సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్,జడల శ్రీకాంత్,అందే శ్రీమతి కుమార్, మాదాజీ,మధుకర్ రెడ్డి,డైరెక్టర్లు మాదాసి సునీల్, శ్రీపతి రెడ్డి,ఎండి రషీద్, నాయకులు పంజాల సతీష్,నల్ల కొండల్ రెడ్డి,మేక వీరయ్య, చొక్కా రావు, మందారపు మహేష్, తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే మన శ్రేయోభిలాషులు..

**గోదావరిఖని, జనంసాక్షి:**
విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ, చెడు అలవాట్లకు దూరంగా ఉంటే అనుకున్న లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని ఇంపాక్ట్ ట్రైనర్లు దేవి లక్ష్మీనర్సయ్య, మేజిక్ రాజా, వన్‌టౌన్ ఎస్ఐ మనోహర్ అన్నారు. గోదావరిఖని విద్యానగర్‌లోని సింగరేణి హైస్కూల్‌లో శనివారం 'సే నో టు డ్రగ్స్' కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ విద్యార్థుల మంచి కోరే శ్రేయోభిలాషులని, వారు చెప్పే మంచి మాటలను అర్థం చేసుకుని ఆచరించాలే తప్ప వారిపై స్పర్థ పెంచుకోకూడదని సోదాహరణంగా వివరించారు. మితిమీరిన సోషల్ మీడియా వినియోగం చదువుకు, భవిష్యత్ కు ఆటంకం కలిగిస్తుందన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల జీవితాలు ఛిద్రమవుతాయని, విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాటికి అలవాటు పడకూడదని సూచించారు. మత్తు పదార్థాలను విక్రయించే, వినియోగించే వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ మనోహర్ కోరారు.కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్మా ఆధ్వర్యంలో మండల అధికారులకు వినతి పత్రం అందజేసిన ప్రైవేట్ పాఠశాల యజమాన్యం

22 జనం సాక్షి జగిత్యాల జిల్లా క్రైమ్
జగిత్యాల జిల్లాలోని కథలాపూర్ మండల కేంద్రంలో ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్, ప్రశ్న ఆధ్వర్యంలో నల్గొండ జిల్లాలో పాఠశాల కరస్పాండెంట్ రూప రెడ్డి దారుణ హత్యను ఖండిస్తూ పాఠశాల యజమాన్యాలు ఉపాధ్యాయులు భద్రతకు రక్షణ చర్యలు తీసుకోవాలని కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. రూప రెడ్డి కేసులో దర్యాప్తును వేగవంతం చేయాలని ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని పాఠశాల యజమాన్యాలు ఉపాధ్యాయులపై బెదిరింపులు దాడులు వేధింపులు జరిగినప్పుడు తక్షణమే ప్రత్యేక పోలీస్ నోడల్ అధికారిని ప్రతి జిల్లాలో నియమించాలని కోరారు. విద్యను కాపాడుదాం విద్యారంగంలో పనిచేసే ప్రతి ఒక్కరిని భద్రతను కాపాడుదాం అంటూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాల యాజమాన్యాల సంఘం రాష్ట్ర కమిటీ తరపున కథలాపూర్ అధ్యక్షులు సిరిమల రాజేష్, ట్రెజరీ నక్క రమేష్, సెక్రెటరీ డి రఘుపతిరావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటుపరం చేయొద్దు

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 22, ( జనం సాక్షి)**
ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటుపరం చేసే చర్యలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని, జీవో నం. 97ను రద్దు చేసి శక్తి పథకాన్ని ఉపసంహరించుకోవాలని విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో శక్తి పథకం రద్దు కోరుతూ నిరసన దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇప్పటికే మౌలిక వసతుల కొరతతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ప్రభుత్వ విద్యను ప్రైవేటుపరం చేసే విధానాలను తీసుకురావడం సరికాదన్నారు. శక్తి పథకం వల్ల డిప్లమా విద్యార్థులకు బీటెక్‌లో ప్రవేశం పొందే అవకాశాలు దెబ్బతిని వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.
ప్రభుత్వ డిప్లమా విద్యను పరిరక్షించేందుకు జీవో నం. 97ను వెంటనే రద్దు చేసి, శక్తి పథకాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోగేష్ వినయ్, జిల్లా కమిటీ సభ్యులు మానస, సన్నీ, సందేశ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ తరగతులు ముగింపు



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 22, (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'అన్న అక్క మెంటార్షిప్' కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఏఐ, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిశాయి. మంకమ్మతోటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, రామడుగు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 15 రోజుల పాటు 30 గంటలపాటు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.బీకాం, బీబీఏ ఐదో సెమిస్టర్, బీకాం ఆర్వో మూడో సెమిస్టర్ విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్, కోడింగ్, పైతాన్, డిజిటల్ లెర్నింగ్, కంప్యూటేషనల్ థింకింగ్, ఆర్డునో బోర్డు ప్రయోగాలపై శిక్షణ అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమీల, పద్మజలు డిగ్రీ విద్యార్థుల సేవలను అభినందించారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి. నితిన్, టి. రాజయ్య, డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, సమన్వయకర్తలు డాక్టర్ హర్ జ్యోత్ కౌర్, డాక్టర్ కంపల్లి అర్జున్, బి. రాజు, డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటుపరం చేయొద్దు

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 22, ( జనం సాక్షి)**
ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటుపరం చేసే చర్యలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని, జీవో నం. 97ను రద్దు చేసి శక్తి పథకాన్ని ఉపసంహరించుకోవాలని విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో శక్తి పథకం రద్దు కోరుతూ నిరసన దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇప్పటికే మౌలిక వసతుల కొరతతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ప్రభుత్వ విద్యను ప్రైవేటుపరం చేసే విధానాలను తీసుకురావడం సరికాదన్నారు. శక్తి పథకం వల్ల డిప్లమా విద్యార్థులకు బీటెక్‌లో ప్రవేశం పొందే అవకాశాలు దెబ్బతిని వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.
ప్రభుత్వ డిప్లమా విద్యను పరిరక్షించేందుకు జీవో నం. 97ను వెంటనే రద్దు చేసి, శక్తి పథకాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోగేష్ వినయ్, జిల్లా కమిటీ సభ్యులు మానస, సన్నీ, సందేశ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




# దుండ్రపల్లిలో మొక్కల పంపిణీ

**బోయిన్ పల్లి ఆగస్టు 22 (జనం సాక్షి)**
బోయిన్ పల్లి మండలం దుండ్ర పల్లి గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందించాలనే లక్ష్యంతో దుండ్రపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం పండ్ల మొక్కలు, వివిధ రకాల మొక్కలను గ్రామ సర్పంచ్ జంగం అంజయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. చెట్లు మనకు జీవనాధారమని, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని, గ్రామాన్ని పచ్చదనం, పరిశుభ్రతతో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



# కరీంనగర్ కార్పొరేషన్ పై 'జెన్ - జీ వాచ్‌డాగ్' నిఘా!

- ❍అవినీతికి చెక్ పెట్టేందుకు 40-50 మందితో విజిలెన్స్ కమిటీ
- ❍యువ లాయర్లు, ఆర్టీఐ కార్యకర్తలు, ఐటీ ప్రొఫెషనల్స్‌తో ప్రత్యేక బృందం
- ❍అభివృద్ధి పనుల నుంచి టౌన్ ప్లానింగ్ అనుమతుల వరకు నిరంతర పర్యవేక్షణ
- ❍22ఎ భూముల సమస్యకు త్వరలో పరిష్కారం
- ❍కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 22 (జనంసాక్షి) :** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో అవినీతికి అడ్డుకట్ట వేయడంతో పాటు ప్రజలకు పారదర్శకమైన పాలన అందించేందుకు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు సరికొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టనున్నారు. నగరంలో తొలిసారిగా యువతను భాగస్వామ్యం చేస్తూ, 'జెన్ –జీ విజిలెన్స్ వాచ్‌డాగ్ కమిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కరీంనగర్ మైత్రి హోటల్‌లో శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో రాజేందర్‌రావు ఈ కీలక ప్రకటన చేశారు.

**అవినీతి పై ప్రజలే 'వాచ్‌డాగ్'**

నగరపాలక సంస్థలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇంజనీరింగ్ పనులు, టౌన్ ప్లానింగ్ వ్యవహారాల పై నిరంతరం పర్యవేక్షణ ఉండేలా 40 నుంచి 50 మందితో ప్రత్యేక విజిలెన్స్ వాచ్‌డాగ్ కమిటీని ఏర్పాటు చేస్తామని రాజేందర్‌రావు తెలిపారు. ఈ కమిటీలో యువ లాయర్లు, ఆర్టీఐ కార్యకర్తలు, ఐటీ ప్రొఫెషనల్స్‌తో పాటు ప్రజా సమస్యల పై అవగాహన ఉన్న యువతను ఎంపిక చేస్తామని చెప్పారు. అవినీతిని చూస్తూ, ఊరుకునే పరిస్థితి ఇక ఉండదని, ప్రజల డబ్బుతో చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి లెక్క ఉండాలని, ప్రతి పని పై ప్రజలకు సమాచారం అందుబాటులో ఉండాలని రాజేందర్‌రావు స్పష్టం చేశారు.

**ఆర్టీఐతో సమాచారం .. క్షేత్రస్థాయిలో తనిఖీలు..**

నగరపాలక సంస్థ చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను ఆర్టీఐ ద్వారా సేకరించి, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని తెలిపారు. ఏ డివిజన్‌లో ఏ పని మంజూరైంది? ఎంత నిధులు కేటాయించారు? టెండర్ విలువ ఎంత? పనులు ఎక్కడ జరుగుతున్నాయి? నాణ్యత ఎలా ఉంది? బిల్లులు ఎలా చెల్లించారు? వంటి అంశాలను పరిశీలిస్తామని చెప్పారు. పేపర్ల పై ఒకలా, క్షేత్రస్థాయిలో మరోలా ఉండే పరిస్థితులకు చెక్ పెట్టడమే వాచ్‌డాగ్ కమిటీ లక్ష్యమని పేర్కొన్నారు.

**టౌన్ ప్లానింగ్ పై ప్రత్యేక నిఘా..**

కరీంనగర్ నగరంలో పెద్ద పెద్ద కాంప్లెక్సులు, వాణిజ్య భవనాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించిన అనుమతుల పై కూడా వాచ్‌డాగ్ కమిటీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని రాజేందర్ రావు తెలిపారు. సాంక్షన్‌డ్ ప్లాన్, నిర్మాణం జరిగిన తీరు, అనుమతులకు విరుద్ధంగా డివియేషన్లు ఉన్నాయా? తదితర అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తామని చెప్పారు. "అనుమతి ఒకటి, నిర్మాణం మరొకటి అనే పరిస్థితి ఉండకూడదని, నిబంధనలు అందరికీ సమానంగా వర్తించాలన్నారు.

**'చైన్ గ్యాంగ్' వ్యవహారాల పైనా నిఘా ..**

నగరపాలక సంస్థలో చైన్‌మెన్‌లు, డ్రైవర్లు, రిటైర్డ్ ఉద్యోగులు తదితరుల ద్వారా అవినీతి వ్యవహారాలు సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయని రాజేందర్‌రావు పేర్కొన్నారు.
అలాంటి ఆరోపణలు, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, మధ్యవర్తిత్వ వ్యవహారాల పై వాచ్‌డాగ్ కమిటీ దృష్టి సారిస్తుందని చెప్పారు.
ఎవరైనా అధికారిక వ్యవస్థను అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బంది పెడితే, ఆ వ్యవహారాన్ని పరిశీలిస్తామని, ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ వ్యవహారాన్నీ వదిలిపెట్టమని అన్నారు.

**ఏసీబీ తలుపు తట్టడం ఆందోళనకర పరిణామం..**

ఇటీవల నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, రాజేందర్‌రావు స్పందించారు. టౌన్ ప్లానింగ్ విభాగం వద్దకు ఏసీబీ అధికారులు వచ్చే పరిస్థితి ఏర్పడిందంటే అక్కడ సమస్య ఎంత తీవ్రమైనదో ప్రజలు అర్థం చేసుకోవాలి. అవినీతికి తావులేని వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

**ప్రధాన చౌరస్తాల్లో 'వాచ్‌డాగ్' నంబర్లు..**

ప్రజలు నగరపాలక సంస్థ అధికారులతో లేదా టౌన్ ప్లానింగ్ విభాగంతో ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే సమాచారం అందించేలా ప్రత్యేక వ్యవస్థను రూపొందిస్తామని రాజేందర్‌రావు తెలిపారు. వాచ్‌డాగ్ కమిటీ సభ్యుల సంప్రదింపు నంబర్లను నగరంలోని ప్రధాన చౌరస్తాల్లో హోర్డింగుల ద్వారా ప్రదర్శిస్తామని చెప్పారు.
అవసరమైన హోర్డింగుల ఏర్పాటుకు తన సొంత ఖర్చుతో ముందుకు వస్తానని తెలిపారు. వెలిచాల ప్రజా కార్యాలయం ద్వారా ఈ కార్యక్రమం పై విస్తృత ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు. అలాగే ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ తదితర సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

**'క్లీనింగ్ ఆపరేషన్'కు శ్రీకారం..**

నగరపాలక సంస్థలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యవహారాలను గుర్తించి, వ్యవస్థను ప్రక్షాళన చేసే దిశగా 'క్లీనింగ్ ఆపరేషన్' నిర్వహిస్తామని రాజేందర్‌రావు ప్రకటించారు. టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా



పారదర్శకమైన విధానాలను తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

**బీఆర్ఎస్ కంటే బీజేపీ పాలనలో అవినీతి ఎక్కువ..**

కరీంనగర్ నగరపాలక సంస్థలో గత బీఆర్ఎస్ పాలకుల కంటే ప్రస్తుతం బీజేపీ పాలకుల హయాంలో అవినీతి వ్యవహారాలు మరింత పెరిగినట్లు తమకు సమాచారం వస్తోందని రాజేందర్‌రావు ఆరోపించారు. ఎవరు అధికారంలో ఉన్నా అవినీతికి కాంగ్రెస్ వ్యతిరేకమే అని, ప్రజల డబ్బు దుర్వినియోగం కాకూడదు. పాలకులు మారినా వ్యవస్థలో పారదర్శకత రావాలన్నారు.

**సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రగతి..**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణను అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాజేందర్‌రావు తెలిపారు.
ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా అందించడంతో పాటు పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.
సీఎం రేవంత్‌రెడ్డి పై విమర్శలు చేస్తే సహించేది లేదని, మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను రాజేందర్‌రావు తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం లేకపోయినా ముఖ్యమంత్రి పై అనుచితంగా విమర్శలు చేయడం సరికాదన్నారు.
ప్రజల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సుస్మిత క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**22ఎ భూముల సమస్యకు త్వరలో పరిష్కారం**

కరీంనగర్‌లో 22ఎ నిషేధిత భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాజేందర్‌రావు తెలిపారు. రేకుర్తి, విద్యానగర్, కొత్తపల్లి ప్రాంతాలకు సంబంధించి దాదాపు 140 సర్వే నంబర్లలో సుమారు వెయ్యి ఎకరాల వరకు భూములు 22ఏ నిషేధిత జాబితాలోకి వెళ్లినట్లు బాధితులు తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, పిల్లల చదువులు, వివాహాలు, ఇతర అవసరాలకు డబ్బు సమకూర్చుకోలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే సుమారు 300 మంది బాధితులను వెలిచాల ప్రజా కార్యాలయానికి పిలిపించి వారి సమస్యలను స్వయంగా విన్నానని రాజేందర్‌రావు తెలిపారు. అనంతరం సమస్య పరిష్కారం కోసం జగిత్యాలకు వెళ్లి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశానని చెప్పారు. మంత్రి సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్‌కు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. 22ఏ సమస్య పై జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో రెండుసార్లు మాట్లాడానని రాజేందర్‌రావు తెలిపారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, ఈ అంశం పై సీసీఎల్ఏ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్థాయిలో ఈ సమస్య పరిష్కారానికి చర్యలు కొనసాగుతున్నాయని, అతి త్వరలోనే 22ఏ బాధితులకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం ఉందని రాజేందర్‌రావు అన్నారు.

**వేల ఎకరాల భూముల చిక్కుముడి విప్పుతాం..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రవ్యాప్తంగా వేల ఎకరాల భూములు 22ఏ నిషేధిత జాబితాలోకి వెళ్లాయని రాజేందర్‌రావు ఆరోపించారు. ఆ సమస్యలన్నింటినీ ఒక్కొక్కటిగా పరిష్కరించి బాధితులకు ఉపశమనం కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు గుమ్మడి రాజకుమార్, భాస్కర్ నాయక్, ఆకుల నందిని ఉదయ్, విక్రమ్ సికిందర్, కళ్లేపల్లి శారద బాలరాజు, గంట శ్రీనివాస్ సర్పంచులు కమలాకర్ గౌడ్, తిరుపతిరెడ్డి,, బోగొండ ఐలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మీసాల శంకరు, జగ్గానీ కనకయ్య, ఎండి ఖాజా రావనవేని సంపత్, కాంగ్రెస్ నాయకులు గండి రాజేశ్వర్ మూల కృష్ణారెడ్డి, గసికంటి కుమార్, సముద్రాల రమణారావు, వేల్పుల వెంకటేష్ అనంతుల రమేష్, 22 ఏ భూ బాధితుల ఐక్యవేదిక అధ్యక్షుడు పాషా మోహన్ రెడ్డి, రేకుర్తి మాజీ ఉపసర్పంచ్ గొల్ల కృష్ణయ్య, సుధీర్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముందస్తు అక్రమ అరెస్టులతో మా పోరాటం ఆగదు

## బి ఆర్ ఎస్ వి నాయకులు కంచర్ల రవి గౌడ్..



**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 22 (జనం సాక్షి)**
శనివారం ఉదయం 5:30 గంటలకు అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల బంద్‌కు వెళ్లకుండా అడ్డుకునేందుకు బి,ఆర్,ఎస్, వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్‌ను పోలీసులు ముందస్తుగా అక్రమంగా అరెస్ట్ చేసి సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అరెస్ట్ అయిన వారిలో అరుణ్, అరవింద్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని. ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా, ఎన్ని కేసులు పెట్టినా పాలిటెక్నిక్ విద్యార్థులకు అండగా నిలుస్తామన్నారు.జీవో నంబర్ 97ను రద్దు చేసే వరకు పాలిటెక్నిక్ విద్యార్థులకు మద్దతుగా మా ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు.

## యూనిఫాం కట్టింగ్ సెంటర్ ను పరిశీలించిన డిఆర్డిఓ

**మల్యాల ఆగస్టు 22 (జనంసాక్షి)**
సెర్ప్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన స్కూల్ యూనిఫాం కట్టింగ్ సెంటర్ ను శనివారం డిఆర్డిఓ రఘువరణ్ పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు కుట్టించి అందజేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఏపియం దేవరాజ్,ఏఫిఓ శ్రీనివాస్, ఈసి మనోజ్, సిబ్బంది దేవయ్య,కృష్ణమోహన్, మల్లేశం,గంగారాజం,అశోక్ లు పాల్గొన్నారు.



# నారాయణ విగ్రహ దిమ్మెను కూల్చడం అరాచకం

◆ హైకోర్టు న్యాయవాది డీ. సురేష్ ఆగ్రహం..

◆ ఘటన స్థలంలో పౌర హక్కుల సంఘం నాయకుల నిరసన





**యైటింక్లయిన్ కాలనీ (జనంసాక్షి)ఆగస్టు 22:** పోలీస్ కాల్పుల్లో అమరుడైన సింగరేణి కార్మికుడు పుట్ట నారాయణ విగ్రహం ఏర్పాటుకు నిర్మించిన దిమ్మెను సింగరేణి అధికారులు, కాంగ్రెస్ నాయకులు కూల్చివేయడం అరాచక చర్య అని హైకోర్టు న్యాయవాది డీ. సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన పౌర హక్కుల సంఘం నాయకులతో కలిసి ఘటన స్థలాన్ని సందర్శించి నిరసన తెలిపారు.ముస్త్యాల గ్రామానికి చెందిన పుట్ట నారాయణ 1979లో రమీజాబీ ఘటనకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న సమయంలో సింగరేణి జీడీకే-6వ గనిలో విధులు ముగించుకుని సైకిల్‌పై గోదావరిఖనిలోని సింగరేణి సూపర్‌బజార్ ప్రాంతానికి వస్తుండగా పోలీసులు జరిపిన కాల్పుల్లో మృతి చెందారని వారు తెలిపారు. ఈ ఘటనతో నారాయణ కుటుంబానికి తీరని నష్టం వాటిల్లిందన్నారు.నారాయణ మృతితో ఆయనపై ఆధారపడిన కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడిందని, న్యాయం కోసం ఆయన సోదరుడు అప్పటి ముఖ్యమంత్రులు, మంత్రులు, సింగరేణి సీఎండీలను కలిసి విన్నవించినప్పటికీ న్యాయం జరగలేదని పేర్కొన్నారు.పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి మాట్లాడుతూ.. 2023లో ముస్త్యాల కమాన్ బోర్డు వద్ద పుట్ట నారాయణ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అప్పటి కలెక్టర్‌కు దరఖాస్తు చేయగా సానుకూలంగా స్పందించి ఆర్డీవో, సింగరేణి అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అనంతరం సింగరేణి అధికారుల సూచనల మేరకు విగ్రహం కోసం పిల్లర్ నిర్మాణం చేపట్టగా, ఏప్రిల్ 2న కాంగ్రెస్ నాయకుల ఒత్తిళ్లతో అధికారులు దానిని కూల్చివేశారని ఆరోపించారు.

40 ఏళ్లుగా నారాయణ కుటుంబాన్ని పట్టించుకోని సింగరేణి యాజమాన్యం.. కనీసం ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునేందుకు కూడా అడ్డంకులు సృష్టించడం దుర్మార్గపు చర్య అని కుమారస్వామి అన్నారు. అంతేకాకుండా నారాయణ సోదరుడు పుట్ట రాజన్నను కాంగ్రెస్ నాయకులు, పోలీసులు బెదిరించడం కూడా అరాచక చర్య అని విమర్శించారు. సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి పుట్ట నారాయణ విగ్రహం ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులు మంజూరు చేయడంతో పాటు ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అరసం ప్రతినిధి ఏలేశ్వరం వెంకటేశం, మృతుడి సోదరుడు రాజన్న, ఉపసర్పంచ్ సత్యనారాయణ రావు, బోగిరి భాస్కర్, సుందిళ్ల రాజు, ఇబ్రహీం, జగన్నాథుల హరీష్, మాజీ సర్పంచ్ జేవీ రాజు, ఎన్ఐపీ నాయకులు పుట్ట చంద్రమౌళి, దీటి సత్యనారాయణ, రమేష్, రాజు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీసెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**ముస్తాబాద్ ఆగస్టు 22 (జనం సాక్షి)**

మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్సీసెల్ మండల అధ్యక్షులుగా ఇటీవలే నియమితులైన కాంపెల్లి శ్రీనివాస్ ను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా కాంపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విఫ్ అది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షులు సంగీతంశ్రీనివాస్,నియోజక వర్గఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పండుగ ప్రదీప్,కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సురవరం సుధాకర్ రెడ్డి స్మృతి గీతం ఆవిష్కరణ



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 22 ( జనం సాక్షి)**

భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి శనివారం కరీంనగర్‌లోని సీపీఐ జిల్లా కార్యాలయంలో సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతి గీతాన్ని ఆవిష్కరించారు. ఎస్.కె. మీరా రచించిన ఈ గీతానికి గడిపె మల్లేష్ సంగీతం సమకూర్చి గానం చేశారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని ప్రజా సమస్యలపై గళం విప్పేవారని అన్నారు. ప్రపంచ దేశాల ప్రజల జీవన విధానాలు, పరిపాలనా విధానాలపై లోతుగా అధ్యయనం చేసి, దేశంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు వివరించేవారని కొనియాడారు. అపార మేధావిగా, సౌమ్యుడిగా, అందరికీ ఆదర్శప్రాయుడిగా నిలిచారని పేర్కొన్నారు.ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసే నాయకులు అరుదుగా ఉంటారని, వారు చేసిన త్యాగాలు, సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. అలాంటి నాయకులను స్మరించుకునేందుకు కవులు, కళాకారులు రచనలు, పాటలు రూపొందించడం అభినందనీయమని తెలిపారు. సురవరం సుధాకర్ రెడ్డిపై స్మృతి గీతాన్ని రచించిన ఎస్.కె. మీరా, సంగీతం అందించి గానం చేసిన గడిపె మల్లేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల సమ్మయ్య, సదానందం, సీపీఐ నాయకులు పొనగంటి కేదారి, కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, టేకు మల్ల సమ్మయ్య, న్యాలపట్ల రాజు, పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బోనగిరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హైటెక్ సిటీ ఆస్పత్రిలో ప్రసవ వేదనతో బాధపడుతున్న యువతికి అరుదైన శస్త్రచికిత్స

### విజయవంతంగా నిర్వహించి తల్లీ బిడ్డ ఇద్దరి ప్రాణాలు కాపాడిన 'యశోద' డాక్టర్ల బృందం: డాక్టర్ దామోదర్ రెడ్డి గౌని

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 22 (జనంసాక్షి) :

డాక్టర్ దామోదర్ రెడ్డి గౌని నేతృత్వంలో ప్రసవ సమయంలో ఓ యువతికి అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి తల్లి బిడ్డా ఇద్దరి ప్రాణాలు కాపాడారు. తీవ్ర గుండె వైఫల్యం, కార్డియాక్ అరెస్ట్తో ఆసుపత్రిలో చేరిన యువతికి విజయవంతంగా చికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ లో డాక్టర్ దామోదర్ రెడ్డి గౌని మీడియా కు వివరిస్తూ... బహుళ అవయవ వైఫల్యంతో కూడిన ఇలాంటి క్లిష్టమైన ప్రసూతి కేసుల్లో ఎక్మో వంటి అధునాతన లైఫ్‌సపోర్ట్ వ్యవస్థలు ప్రాణాలను కాపాడటంలో కీలకమని తెలిపారు. యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ 2వేల పడకల క్వాటర్నరీ కేర్ సెంటర్, అంతర్జాతీయ స్థాయి క్వాటర్నరీ కేర్ భారతీయ ధరలకే తెలుగు రాష్టాలకు అందిస్తూ, అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఈ ఆసుపత్రి జేసీఐ గుర్తింపు పొందిందని, అన్ని వైద్య విభాగాలు, క్వాటర్నరీ కేర్ సేవలు ఒకే ఛత్రం కింద అందుబాటులో ఉన్నాయని డాక్టర్ దామోదర్ రెడ్డి గౌని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ శ్రీనివాసరెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.





## జీవో నం. 97ను వెంటనే రద్దు చేయాలి

**కరీంనగర్ టౌన్ ఆగస్టు 22 ( జనం సాక్షి)**

ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటీకరణ చేయకుండా నిలిపివేయాలని, శక్తి పథకాన్ని ఉపసంహరించుకుని రాష్ట్ర సాంకేతిక విద్యా మండలిని కొనసాగించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్యాల రాకేష్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అందుబాటులో ఉన్న పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి అప్పగించే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. శక్తి పథకం పేరుతో రాష్ట్ర సాంకేతిక విద్యా మండలిని తొలగించే ప్రయత్నం చేయడం వల్ల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు.ఐటీఐ, వృత్తి విద్య, పాలిటెక్నిక్ విద్య ఒకే విధమైన విద్య కాదని, పాలిటెక్నిక్ విద్యను యథావిధిగా కొనసాగించాలని కోరారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించి విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. జీవో నం.97ను వెంటనే వెనక్కి తీసుకుని పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని, విద్యార్థుల పక్షాన ఏబీవీపీ నిరంతరం పోరాడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి చిప్ప యోగేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి, విగ్నేష్, విష్ణు, వంశీ, ఆకాష్, యశ్వంత్, అజయ్, చరణ్, శివ, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నానో ఎరువులు, నూనెగింజల సాగుపై అవగాహన

**ముత్తారం ఆగస్టు 22(జనంసాక్షి):**

మండలంలోని ఖమ్మంపల్లి రైతు వేదికలో ఆత్మ (యిఓం) ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే రామగిరి శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ నానో ఫెర్టిలైజర్ల ఆవశ్యకత, వినియోగ విధానాలను రైతులకు వివరించారు.అదేవిధంగా నూనెగింజల సాగు ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలు, ఆర్థిక లాభాలపై శనివారం అవగాహన కల్పించారు. వరి, పత్తి పంటల్లో సస్యరక్షణ పద్ధతులు, చీడపీడల నివారణ చర్యలను వివరించారు. వ్యవసాయంలో ఆధునిక సాగు మెలకువలను పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వరి, ఉప సర్పంచ్ సతీష్, మండల వ్యవసాయ అధికారి జె.అనూష, వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. శ్రీలేఖతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.





## కమాన్‌పూర్ గౌడ సంఘం నూతన పాలకవర్గం ఎన్నిక

**కమాన్‌పూర్, ఆగస్టు 22, (జనంసాక్షి ):**
పెద్దపల్లి జిల్లాకమాన్‌పూర్ గౌడ సంఘం సొసైటీ నూతన పాలకవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రంగు సత్యనారాయణ గౌడ్‌ను, అధ్యక్షుడిగా నగనూరి నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షుడిగా రంగు శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా మల్యాల సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గట్టు సది గౌడ్, సలహాదారుగా పొన్నం రాంచంద్రం గౌడ్‌ను ఎంపిక చేశారు. డైరెక్టర్లుగా గర్రెపల్లి వెంకన్న గౌడ్, పడాల తిరుపతి గౌడ్, గట్టు సమ్మయ్య గౌడ్, వెంగలి రాజ గౌడ్, మడ్డి శ్రీనివాస్ గౌడ్, పొన్న వెంకన్న గౌడ్, పొన్నం సతీష్ గౌడ్, కమ్మగోని అనిల్ గౌడ్, పుల్ల చంద్రశేఖర్ గౌడ్ ఎన్నికయ్యారు. నూతన పాలకవర్గం సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ సమష్టిగా పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. నూతన పాలకవర్గ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలలో విద్యార్థికి మంచి భవిష్యత్తు ఉంటుంది ప్రిన్సిపాల్ ఐలయ్య

**ముస్తాబాద్ ఆగస్టు 22( జనం సాక్షి)**



ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి ఐలయ్య ఆధ్వర్యంలో విద్యార్థుల, యొక్క తల్లిదండ్రుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదువుతున్నటువంటి విద్యార్థులు, ఎస్సీ ఎస్టీ ,బీసీ ,మైనార్టీ, విద్యార్థులే ప్రభుత్వ కళాశాలలో చదువుతారు వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది. పెద్ద పెద్ద పట్టణాలలో కార్పొరేట్ స్థాయి కళాశాలలో చదవాలంటే లక్షల్లో ఫీజులు ఉంటాయి. అంతంత మాత్రంగానే విద్య ఉంటుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ముస్తాబాద్ జూనియర్ కళాశాలలో బోధన చేసేటువంటి ఉపాధ్యాయులు సిబ్బంది ట్రైనింగ్ ఇచ్చి ఆ సబ్జెక్టుకు సంబంధించినటువంటి వంశాన్ని విద్యార్థులకు బోధించడం జరుగుతుంది. జిల్లా స్థాయిలో మంచి మార్కులు తేవడానికి ప్రిన్సిపాల్ తో పాటు సిబ్బంది ఎంతో కష్టపడుతుంది. కాబట్టి విద్యార్థులకు, తల్లిదండ్రులు మేము చెప్పింది కాకుండా మీరు కూడా ఇంటి వద్ద మా పిల్లలు ఏ విధంగా చదువుతున్నారు. అనేది మీరు ఒక్కసారి శ్రద్ధ పెట్టాలి పిల్లలు ఎటన్నా పక్కదారి పోతుంరా అనేది మీరు చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులది. కళాశాలకు వచ్చిన తర్వాత విద్యార్థి ఏ విధంగా చదువుతున్నాడు అనే కోణంలో మేము పరిశీలించవలసి ఉంటుంది. ముస్తాబాద్ జూనియర్ కళాశాలలో ఇంకా సీట్లు ఉన్నాయి ఎవరైనా మీ చుట్టుపక్క బంధువులు గాని తెలిసిన వాళ్ళు గానీ ఇంకెవరైనా ఉంటే మా కళాశాలలో జాయిన్ చేసుకునే అవకాశం ఉంటుంది కాబట్టి త్వరలోనే రావలసిందిగా విద్యార్థులను కోరడం జరుగుతుంది. విద్యార్థులకు ప్రభుత్వం నుంచి ఉచిత నోటు పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం ప్రభుత్వం ద్వారా అందించడం జరుగుతుంది ఇలాంటి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ ఐలయ్య కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు .చుంచు రాజు, సునీత, విజయ్ కుమార్ ,నర్సింలు, రాజేశ్వరరావు ,రాజు ప్రవీణ్, సతీష్, రాజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూల పంపిణీ

**కమాన్ పూర్, ఆగస్టు 22, ( జనంసాక్షి ) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలోని యు.పి.ఎస్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు చేతుల మీదుగా శనివారం కొత్త బూట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రమణారెడ్డి, ఉపాధ్యాయులు మునేష్, రాజు, సత్యం, చుక్కారావ్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ



**కమాన్ పూర్, ఆగస్టు 22, (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ సంస్థ ద్వారా నిర్మించే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఐటీ పరిశ్రమ శాఖల మంత్రి శ్రీధర్ బాబు ఆదేశానుసారం పేరపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఇంటి నిర్మాణ ప్రొసీడింగ్ కాపీలు లబ్ధిదారులకు సర్పంచ్ బొంగోని సదయ్య చేతుల మీద పాలకమండలి సమక్షం లో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య, గ్రామ కార్యదర్శి సాయిశ్రీ, ఉప సర్పంచ్ పల్లవి, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ పోల్దసరి రవి, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నోజు రాజయ్య, వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## కమాన్‌పూర్ గ్రామపంచాయతీకి వైకుంఠ రథం మంజూరు

**కమాన్‌పూర్, ఆగస్టు 22, (జనంసాక్షి ):**
పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ గ్రామపంచాయతీకి వైకుంఠ రథం మంజూరైనట్లు సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవతో ఈ వాహనం మంజూరైనట్లు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు అంత్యక్రియల సమయంలో రవాణా పరంగా ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వైకుంఠ రథాన్ని అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ప్రయోజనకరమన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాలకు ఈ వాహనం అండగా నిలుస్తుందని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు వైకుంఠ రథం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ రఫిక్ సోహెల్, పంచాయతీ కార్యదర్శి రాము, వార్డు సభ్యులు గుంజపడుగు నవీన్, పచ్చునూరి రాజ్‌కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడు ఏఐటీయూసీ -ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎశమేని గణేష్ కి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సన్మానం

**మెట్ పల్లి ఆగస్టు 22 (జనంసాక్షి ) :**
ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా మహాసభల్లో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎశమేని గణేష్, సంయుక్త కార్యదర్శి ఎండి ఉస్మాన్, కౌన్సిల్ సభ్యుడు కాతా వినయ్‌లను మెట్‌పల్లి పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అభినందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ కార్మికుల హక్కులు, వారి సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఎల్లప్పుడూ ముందుండి పోరాటం చేస్తుందన్నారు.కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు సంఘటిత పోరాటాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎశమేని గణేష్ నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి మరింత బలంగా కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఆకుల ప్రవీణ్, మొరపు చిరంజీవి,వాజీద్ ,మాజీ కౌన్సిలర్,బంగారుకాళ్లకిషోర్,జియా,ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జయంతి ఉత్సవాలకు అడిషనల్ కలెక్టర్ కు ఆహ్వానం

**కమాన్ పూర్, ఆగస్టు 22, ( జనంసాక్షి ) :**



పెద్దపెల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు ప్రసిద్ధ శ్రీ ఆదివారా స్వామి దేవస్థానంలో శ్రావణ మాసంలో 23 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు వివిధ పూజలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. శనివారం ఈ ఉత్సవాల ఆహ్వాన పత్రికను పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ (స్థానిక సంస్థల) కు ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ , ఈఓ కాంత రెడ్డి, డైరెక్టర్ చాట్ల రాయమల్లు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### ○ మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్

### ○ కమాన్‌పూర్ మండల యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

**కమాన్‌పూర్, ఆగస్టు 22, (జనంసాక్షి ) :**
రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు కమాన్‌పూర్ మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెబల్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, యువతను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేయడం, గ్రామస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం కృషి చేయడం వంటి అంశాలపై చర్చించారు. యువజన కాంగ్రెస్ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో



చురుగ్గా పాల్గొనాలని చీమల సందీప్ సూచించారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఆకుల వెంకటేష్, బిల్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శులుగా భూస శ్రావణ్, కుమ్మరి సాయి కుమార్, కార్యదర్శులుగా చొప్పరి శ్రీకాంత్, కోల రాకేష్, అధికార ప్రతినిధిగా వేల్పుల సాయి భవాని, కోశాధికారులుగా రేకొండ సందీప్, దొంతల వేణ రమేష్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా గుంజపడుగు నరేష్‌ను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ జెమినీ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు మహేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపసర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కలం కదిలినా.. గళం గర్జించినా తట్టుకోలేరు

○ బీసీజేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్

○ఏడో రోజుకు చేరిన జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు

○అంబేద్కర్ చౌరస్తాలో అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన



**హుజురాబాద్, ఆగస్టు 22 (జనంసాక్షి) :** అర్హులైన జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించి వారికి న్యాయం చేయాలని, కోర్టులో వేసిన అక్రమ కేసులను బేషరతుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం నాటికి ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జర్నలిస్టులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించి, కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామి రెడ్డి నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా నినదిస్తూ నిరసన గళం విప్పారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై స్వామిరెడ్డి వేసిన పిటిషన్‌ను వెంటనే విత్‌డ్రా చేసుకోవాలని, అడ్డంకులు సృష్టించే కుట్రలను మానుకోవాలని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచే జర్నలిస్టుల న్యాయమైన హక్కుల సాధనకు అడ్డంకులు సృష్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ దీక్షా శిబిరాన్ని బీసీ జేఏసీ గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ సందర్శించి సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ హితం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టుల కలం కదిలినా, గళం గర్జించినా ఆ సమన్వయ శక్తిని ఏ శక్తీ తట్టుకోలేదని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై నిత్యం గళమెత్తే విలేకరులు నేడు తమ కనీస హక్కుల కోసం రోడ్డెక్కడం ప్రజాస్వామ్యానికే అవమానకరమన్నారు. సమస్య తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, బయట విమర్శలు చేసుకోకుండా అధికారిక వేదికలపై చర్చించి తక్షణ పరిష్కార మార్గాలు కనుగొనాలని సూచించారు. గతంలో జటిలమైన డంప్‌యార్డ్ సమస్యను ప్రజాప్రతినిధులు సమష్టిగా ఎలాగైతే పరిష్కరించారో, అదే తరహాలోనే జర్నలిస్టుల స్థలాల సమస్యను కూడా నియోజకవర్గ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి వెంటనే కొలిక్కి తేవాలని డిమాండ్ చేశారు. స్థలాల కేటాయింపులో ఏవైనా చిన్నచిన్న సాంకేతిక లోపాలుంటే జర్నలిస్టులే సరిదిద్దుకుంటారని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్య పూర్తిగా పరిష్కారమయ్యేంత వరకు బీసీ జేఏసీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వీరస్వామి, మండల కార్యదర్శి కోయల్ కార్ దుర్గాజి, ప్రొఫెసర్ తడకమళ్ళ శేఖర్, బీసీ జేఏ సి అధ్యక్షులు సందెల వెంకన్న, ఇప్ప కాయల సాగర్, మామునూరి ప్రవీణ్, దేవస్థానం ప్రియదర్శిని, సంఘం సత్యనారాయణ, పంజాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని జర్నలిస్టుల పోరాటానికి తమ మద్దతు ప్రకటించారు. అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి పోటీలకు అంబారిపేట విద్యార్థిని ఎంపిక

**కథలాపూర్ ఆగస్టు 22 (జనం సాక్షి)**

జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోరుట్ల కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల కు చెందిన తొమ్మిదవ తరగతి చదువుతున్న కరిపే వర్ష 60 మీటర్ల పరుగు పందెంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు, ఈనెల 26న హన్మకొండ లొ జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని హెచ్ఎం కిషన్ రావు తెలిపారు, వీరిని ఫిజికల్ డైరెక్టర్ రాజేష్, సర్పంచ్ లక్ష్మి గంగరాజం మరియు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## నో బ్యాగ్ డే సందర్భంగా కోరుట్ల పోలీస్ స్టేషన్ & పోస్ట్ ఆఫీస్ సందర్శన







**కోరుట్ల ఆగస్టు 22 (జనంసాక్షి)**

కోరుట్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యూసఫ్ నగర్ విద్యార్థినీ, విద్యార్థులు ఈరోజు నాలుగవ శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా కోరుట్ల పోలీస్ స్టేషన్ మరియు పోస్ట్ ఆఫీస్ సందర్శించారు. కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని అవసరాన్ని బట్టి మాత్రమే సెల్ఫోన్ ఉపయోగించాలని ముఖ్యంగా అమ్మాయిలు ఏ అవసరం ఉన్న పోలీసుల సహాయం తీసుకోవచ్చని, చదువుకునే వయసులో విద్యార్థులు చదువు పైన దృష్టి కేంద్రీకరించి ఎలాంటి చెడు వ్యసనాలకు లోను కావద్దని మరియు సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ తీరును వివరించారు మరియు పోలీస్ స్టేషన్ మొత్తంగా చూపించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్యామ్ రాజ్, గంగాధర్, మండల విద్యాధికారి గంగుల నరేశం, పోస్టుమాస్టర్ గంగాధర్, ఉపాధ్యాయులు చాంద్ ఖాన్, వెంకటరత్నం, భాస్కర్, రాజగోపాల్, గంగారెడ్డి ,రజని, మమత,శైలజ లు విద్యార్థులు కోరుట్ల మండల విద్యాధికారి పాల్గొన్నారు.

# పుట్టా మధూ.. నోరు అదుపులో పెట్టుకో..!

**- విలేకరుల సమావేశంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్**



**రామగిరి, ఆగస్టు 22, ( జనంసాక్షి ) :** రాష్ట్ర మంత్రి, మంథని ఎమ్మెల్యే డి. శ్రీధర్‌బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుపై కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. “మతిభ్రమించి వెర్రి లేసినట్లు మా నాయకుడిపై నోరు పారేసుకుంటే ఊరుకునేది లేదని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ హెచ్చరించారు. శనివారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్‌రోడ్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో పుట్ట మధు వ్యాఖ్యలపై తొట్ల తిరుపతి యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గట్టు వామన్‌రావు దంపతుల హత్యకేసుకు సంబంధించి సీబీఐ విచారణకు హాజరైన పుట్ట మధు కంగుతిన్నారని, తన రాజకీయ ఉనికి కోల్పోతాననే ఫ్రస్ట్రేషన్‌లోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని తొట్ల తిరుపతి యాదవ్ ఆరోపించారు. వందల కోట్ల రూపాయల నిధులతో శ్రీధర్‌బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే, ఆ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే పుట్ట మధు మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. గతంలో ఒక విధంగా మాట్లాడిన పుట్ట మధు.. ఇప్పుడు మళ్లీ “వెర్రిలేసిన కుక్కలా” వ్యవహరిస్తూ తమ నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని తొట్ల తిరుపతి యాదవ్ మండిపడ్డారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్, సుంద్దిల్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ సత్యనారాయణ గౌడ్, పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్, నవాబ్ పేట సర్పంచ్ రొడ్డ మౌనిక కుమార్, ఆదివారం పేట సర్పంచ్ ఇల్లందుల సంజీవ్, నాగ పల్లి సర్పంచ్ కొండవేణ దివ్య సుధాకర్, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం మాజీ సర్పంచ్ లు తీగల సమ్మయ్య ఎరుకల బాబురావు, పెద్దపల్లి జిల్లా యూత్ నాయకుడు గొర్రె నరేష్ యాదవ్, పెద్దపల్లి జిల్లా యూత్ నాయకుడు మట్ట రాజు,పన్నూర్ ఉప సర్పంచ్ కావేటి మల్లేశ్వరి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు జాగరి రజిత, విజయ, రత్నాపూర్ కాంగ్రెస్ నాయకులు,బర్ల శ్రీకాంత్,గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ఉప సర్పంచ్ నరేష్ యాదవ్, స్టాలిన్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఫాగింగ్



**కమాన్ పూర్, ఆగస్టు 22, ( జనంసాక్షి ) :**

పెద్దపల్లి జిల్లా సిద్దిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం దోమల నివారణ ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్, ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్, వార్డ్ సభ్యులు మబ్బు పుష్పలత వెంకటేష్, బిల్లా వెంకటేష్, కొలిపాక వెంకన్న పాల్గొన్నారు. గ్రామంలో దోమల వ్యాప్తిని అరికట్టి, ప్రజలను సీజనల్ వ్యాధుల నుండి రక్షించేందుకు గ్రామపంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.



## సర్పంచ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**రామగిరి ఆగస్టు 22, ( జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం జల్లారం గ్రామపంచాయతి లో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ రేషన్ కార్డులను సర్పంచ్ యమున శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, గ్రామశాఖ అధ్యక్షుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు

మల్యాల ఆగస్టు 22 (జనం సాక్షి)

మండల కేంద్రంలోని బ్లాక్ ఆఫీస్ వద్ద శనివారం చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు దూడం రామాంజనేయులు ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ రాంలింగారెడ్డి, ఉపసర్పంచ్ లక్ష్మణా చారి,దూస వెంకన్న,తాళ్ల హరినాథ్, మురళి, మారుతీ,మెడిశెట్టి శ్రీనివాస్, రాచర్ల బుమయ్య,కొక్కుల మహేష్, వేముల రవీందర్, కాటిపెల్లి శ్రీనివాస్, జితేందర్ పలువురు పాల్గొన్నారు.



# సీపీఎస్ రద్దు.. పాత పెన్షన్ అమలు చేయాలి

## చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని ఉద్యోగులకు పిలుపు

**సదాశివనగర్ ఆగస్టు22 (జనంసాక్షి):** మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు నూతన పెన్షన్ విధానం (సీపీఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ శనివారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎస్ మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న సభకు మండలంలోని అన్ని విభాగాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ సురేందర్‌రెడ్డి, మండల కార్యదర్శుల అధ్యక్షుడు వెంకట్, సీపీఎస్ బాధ్యులు షకీర్, స్వామి, రాజు, మధుకృష్ణ, మారుతి తదితరులు పాల్గొన్నారు.



# పార్థీనియం నిర్మూలనపై రైతులకు అవగాహన

**ముత్తారం,ఆగస్టు 22(జనంసాక్షి):** పార్థీనియం కలుపు మొక్కను పూర్తిస్థాయిలో నిర్మూలించి పంటలను, ప్రజలను, పశువులను కాపాడాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. పార్థీనియం నిర్మూలనపై రైతులకు అవగాహన కల్పించేందుకు శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లా, వ్యవసాయ శాఖ పెద్దపల్లి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ముత్తారం మండలం ఖమ్మంపల్లి రైతువేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డా. టి. వినోద్‌కుమార్, సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డా. వెంకన్నలు పార్థీనియం వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరించారు. పత్తి, కంది పంటల్లో, పొలం గట్లపై విస్తృతంగా పెరిగే ఈ కలుపు మొక్క పంట దిగుబడిని 35 శాతం వరకు తగ్గించే అవకాశం ఉందని తెలిపారు. పంటలకు అందాల్సిన పోషకాలు, నీటిని పార్థీనియం వినియోగించుకోవడంతో పంటల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. పార్థీనియం వల్ల మనుషులు, పశువుల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాలు ఉంటాయని శాస్త్రవేత్తలు తెలిపారు. మనుషుల్లో చర్మ సంబంధిత అలర్జీలు, శ్వాసకోశ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, పశువుల్లో పార్థీనియం ప్రభావంతో పాలు చేదుగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. పార్థీనియం పూతకు రాకముందే మొక్కలను వేర్లతో సహా తొలగించి, ఖాళీ ప్రదేశాల్లో సురక్షితంగా నాశనం చేయాలని సూచించారు. పూత వచ్చిన తర్వాత వదిలేస్తే వేల సంఖ్యలో విత్తనాలు వ్యాపించి, తదుపరి కాలంలో కలుపు తీవ్రత మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. రసాయనిక పద్ధతుల్లో 2,4-డి, గ్లైఫోసేట్ వంటి కలుపు నివారణ మందులను సంబంధిత వ్యవసాయ అధికారుల సూచనల మేరకు ఉపయోగించి పార్థీనియంను నియంత్రించవచ్చని తెలిపారు. రైతులు సమష్టిగా చర్యలు చేపడితేనే పార్థీనియంను పూర్తిస్థాయిలో నిర్మూలించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జే. అనుష,వ్యవసాయ విస్తరణ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ శ్రీనివాసరావు

◆పద్మాజివాడిలో పోలీసుల అవగాహన కార్యక్రమం ◆సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై సూచనలు

**సదాశివనగర్, ఆగస్టు22 (జనంసాక్షి):** సైబర్ మోసాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. శనివారం సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి గ్రామంలో సైబర్ నేరాల నివారణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, గంజాయి మరియు డ్రగ్స్ నిర్మూలనపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని, అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయవద్దని ప్రజలకు సూచించారు. సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, సోషల్ మీడియా ద్వారా వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీ వంటి వివరాలను సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని కోరారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. త్వరగా సమాచారం అందించడం ద్వారా మోసపోయిన డబ్బును నిలిపివేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. యువత గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మంచి అలవాట్లను అలవరచుకుని తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని డీఎస్పీ పిలుపునిచ్చారు. గ్రామాల్లో పండుగలు, వేడుకలను ప్రశాంత వాతావరణంలో, సోదరభావంతో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ సీఐ బి. సంతోష్ కుమార్, ఎస్సై ఎం. పుష్పరాజ్, సర్పంచ్ లోకోటి సుబ్బారావు, ఉపసర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, సైబర్ క్రైమ్ వారియర్ సంజయ్ కుమార్, వార్డు సభ్యులు, వీడీసీ పాలకవర్గ సభ్యులు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







# మూడేళ్లుగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణంలో జాప్యం.!

◆ఫతేపూర్ లో స్లాబ్ దశలోనే ఆగిపోయిన నిర్మాణం

◆స్థానిక పాలనకు, ప్రజాసేవకు తీవ్ర ఆటంకం

**ఆర్మూర్,ఆగస్టు 22 (జనంసాక్షి)** పాలకులు,ప్రజా ప్రతినిధులు మారిన ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని గ్రామ పంచాయతీలో అసంపూర్తిగా ఉన్న భవనం నిర్మాణమే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది. ఆర్మూర్ మండలం ఫతేపూర్ గ్రామంలో మూడేళ్లుగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడం వల్ల స్థానిక పాలన,ప్రజా సేవలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. ఇందువలన పాలకవర్గం సమావేశాలు నిర్వహించడానికి,ప్రజలకు సేవలు అందించడానికి సరైన వసతి లేక ప్రత్యామ్నాయలపై ఆధారపడుతున్నారు. గ్రామ పంచాయతీ భవనం లేక మహిళా భవనాన్ని వాడుకుంటున్నారు. మహిళా భవనంలోనే గ్రామపంచాయతీ,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సేవలు, మహిళా సంఘ సమావేశాలు ఒకే భవనంలోనే నడుస్తున్నాయి. గ్రామపంచాయతీ కార్యాలయం లేక పంచాయతీ రికార్డుల భద్రతకు, అధికారుల రాకపోకలకు, ప్రజల సేవలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. పాత గ్రామపంచాయతీ భవనాన్ని 2023వ సంవత్సరంలో కూల్చివేశారు. అదే సమయంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ. 16 లక్షలు మంజూరైనాయి. సదరు కాంట్రాక్టర్ పిల్లర్లు,స్లాబ్ దశ వరకు నిర్మాణం జరిపాడు. మొత్తం 16 లక్షల రూపాయల్లో 11 లక్షల పైచిలుకు మొత్తా నికి రికార్డులు చేయించి బిల్లులు తీసుకున్నాడు. మిగతా మొత్తం భవన నిర్మాణం పూర్తి కాకపోవడం, సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మిగతా నిధులు ప్రభుత్వ ఖాతాకు తిరిగి వెళ్ళిపోయాయి. అసంపూర్తి గా ఉన్న భవన నిర్మాణానికి గోడల నిర్మాణం, ప్లాస్టరింగ్ కు సుమారు రూ. 10 లక్షల పైనే నిధులు మంజూరైతేనే నిర్మాణం పూర్తవుతుంది. సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్ చొరవ చూపితే గ్రామ పంచాయతీ భవనానికి నిధులు మంజూరు అవుతా యని గ్రామ ప్రజలు,సర్పంచ్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# యూరియాను అందించాలంటూ రోడ్డెక్కిన రైతులు..

**ఆర్మూర్, ఆగస్టు 22 (జనం సాక్షి):** ఆర్మూర్ అర్బన్ రైతులకు యూరియా యాప్ తో సంబంధం లేకుండా యూరియా ను తక్షణమే అందించాలని ప్రాంత రైతులు రోడ్డెక్కారు. ఆర్మూర్ పట్టణంలోని కెనాల్ బ్రిడ్జి వద్ద రైతులు రాస్తారోకో నిర్వహించారు. రైతులకు ఇబ్బంది కలిగిస్తున్న యూరియా యాప్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులకు, పోలీసులకు మధ్య సల్ప తోపులాట జరిగింది. సబ్ కలెక్టర్ వచ్చి హామీ ఇచ్చేంతవరకు ఆందోళన వీర మంచమంటూ రైతుల డిమాండ్ చేశారు. ఆర్మూర్ అర్బన్ రైతులకు యూరియా యాప్ లో సర్వే నంబర్లు, ఆధార్ నంబర్లు చూపెట్టడం లేదని వారు వాపోయారు. గత పది రోజులుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న ఏ మాత్రం చలనం లేదన్నారు. రైతులకు సుమారు 500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని చెప్పారు. మొక్కజొన్న, వరి పంట యూరియా లేక ఎండిపోయే స్థితికి చేరిందని మండిపడ్డారు. ఒక రైతుకు ఒక ఎకరానికి మూడు సంచుల యూరియా రెండు సంచుల కాంప్లెక్స్ ఎరువు ను అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతుల ఉద్యమాన్ని తీవ్రతరం చేసి రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అర్బన్ రైతులకు యూరియాను తక్షణమే అందించాలి

## - ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరావత్రి రాజశేఖర్

**ఆర్మూర్,ఆగస్టు 22(జనంసాక్షి):** ఆర్మూర్ అర్బన్ రైతులకు యాప్ తో సంబంధం లేకుండా యూరియాను తక్షణమే అందించాలని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరావత్రి రాజశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆర్మూర్ పట్టణంలో కెనాల్ బ్రిడ్జి వద్ద రోడ్డెక్కిన రైతులకు మద్దతుగా నిలిచారు. యూరియా యాప్ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. సర్వే నెంబర్ల ఆధారంగా రైతుల వివరాలు రికార్డుల్లోకి రాలేదన్నారు. యూరియా లేక మొక్కజొన్న, వరి తదితర పంటలు ఎండిపోయి రైతులు దయనీయ స్థితిలో ఉన్నారన్నారు. రైతులకు ఇబ్బంది గురి చేస్తున్న యూరియా యాప్ ను తక్షణమే రద్దు చేయాలని రైతుల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సుమారు 2500 మంది రైతుల వివరాలు యాప్ లో పొందుపరచలేదన్నారు. తక్షణమే రైతులకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు డిమాండ్ చేశారు. ఆర్మూర్ ప్రాంతం ఉద్యమాల గడ్డగా ఉందని, సరైన న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతారని చెప్పారు.





## పునాది అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానంపై పరిశీలన

నిజాంసాగర్ జనంసాక్షి

అచ్చంపేట: పునాది అక్షరాస్యత, సంఖ్యా జ్ఞాన కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగా జిల్లా స్థాయి పరిశీలన బృందం నిజాంసాగర్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అచ్చంపేటను సందర్శించింది. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న పునాది అక్షరాస్యత, సంఖ్యా జ్ఞాన కార్యక్రమాలు, విద్యార్థుల అభ్యసన స్థాయి, ఉపాధ్యాయుల బోధనా విధానాలు, వివిధ విద్యా కార్యక్రమాలను బృందం పరిశీలించింది. పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ఉపాధ్యాయుల బోధనా పద్ధతులు, విద్యార్థుల అభ్యసన పురోగతిపై బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. విద్యార్థుల్లో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానం మరింత బలోపేతం అయ్యేలా పలు సూచనలు, సలహాలు అందించింది. బృందం సూచించిన అంశాలను అమలు చేస్తూ విద్యార్థుల అభ్యసన ఫలితాలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

## అర్బన్ లో డబుల్ బెడ్ రూమ్ టవర్లు నిర్మించాలి అర్హులందరికీ ఇళ్లు ఇవ్వాలి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 జనంసాక్షి : నియోజకవర్గంలో స్థలం లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల టవర్లను నిర్మించి ఇవ్వాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నగరంలో పేదలకు స్థలం ఉండే అవకాశం లేదని, కావున ప్రభుత్వ స్థలంలోనే హైదరాబాద్ తరహాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల టవర్లను నిర్మించాలని కోరారు. ప్రధానంగా రెండు దశల్లో గత 12 సంవత్సరాలుగా తెలంగాణలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వని నియోజక వర్గం కేవలం నిజామాబాద్ అర్బన్ మాత్రమే అన్నారు. ఇప్పటికైనా ఇవ్వడం సంతోషకరమన్నారు. ఇటీవల మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకి సంబంధించి పలు అంశాలను తీసుకెళ్లానని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

### రాంనగర్‌లో పారిశుధ్య పనులను పరిశీలించిన సర్పంచ్

రామగిరి జనంసాక్షి :



రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాంనగర్‌లో చేపడుతున్న పారిశుధ్య పనులను గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు శనివారం పరిశీలించారు. గ్రామంలోని వీధుల్లో పేరుకుపోయిన చెత్త, చెదారం తొలగింపు పనులను ఆమె దగ్గరుండి పరిశీలించి, పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, డ్రైనేజీలు, కాలువల్లో వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజలు కూడా చెత్తను రోడ్లపై వేయకుండా పంచాయతీ సిబ్బందికి సహకరించాలని సర్పంచ్ కోరారు. పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని, గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు పంచాయతీ తరఫున నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నామని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ అల్లి రమేష్ పాల్గొన్నారు.

## నర్సన్న జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ శ్రేణుల సందడి

### విద్యార్థులతో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ.. మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డికి ఘనంగా శుభాకాంక్షలు



సిరికొండ, ఆగస్టు 22 (జనంసాక్షి): సిరికొండ మండలంలో మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అరికెల నర్సారెడ్డి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సేవకు అరికెల నర్సారెడ్డి గారు మరింతగా సేవలం దించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు "జై కాంగ్రెస్.. జై నర్సన్న.. జై రేవంత్ రెడ్డి" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చల్ల రాజారెడ్డి, శ్రీమంతుల దేవేందర్, నూనె రవికుమార్, గర్గుల రాములు, గంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, భాస్కర్, చందర్ నాయక్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## విషజ్వరాల నివారణకు ముందస్తు చర్యలు

### సీజనల్ వ్యాధుల కట్టడికి గ్రామ సర్పంచ్ మల్లేల సాయిచరణ్ చర్యలు



సిరికొండ, ఆగస్టు 22 (జనంసాక్షి): సీజనల్ వ్యాధులు, విషజ్వరాల వ్యాప్తిని అరికట్టేందుకు సిరికొండ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ మల్లేల సాయిచరణ్ ఆధ్వర్యంలో గ్రామంలోని నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి ఆయిల్ బాల్స్ వేశారు. గ్రామంలోని నీటి గుంతలు, ఓపెన్ ప్లాట్లు, ఇతర ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిలో దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్ వేయడంతో పాటు మలాథియన్ మందును పొగ రూపంలో పిచికారీ చేశారు. ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ వంటి దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు గ్రామపంచాయతీ సిబ్బంది తెలిపారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో దోమల ఉత్పత్తి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రజలు కూడా గ్రామపంచాయతీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గ్యామా శోభన్, పంచాయతీ కార్యదర్శి వినీల్, ఏఎన్ఎం స్వరూప, ఆశా వర్కర్లు, కారోబార్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ధర్మారం గ్రామ రైతులకు అవగాహన సదస్సు

పిట్లం ఆగస్టు 21 (జనంసాక్షి) పిట్లం మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వడ్ల కొనుగోలులో 500 రూపాయలు బోనస్ కొరకు ప్రభుత్వం సూచించిన ఏడు రకాల పై రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ల వద్ద గాని సొసైటీల వద్ద గాని ఆన్లైన్ చేసుకోవాలని తెలిపారు. కొత్తగా వచ్చిన ఫర్టిలైజర్ యాప్ పైన డిజిటల్ క్రాఫ్ట్ సర్వే ద్వారా పంటను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల మారుతి గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే సీజ్..

### ఇందల్వాయి ఎస్సై సుమలత



ఇందల్వాయి ఆగస్టు 21 (జనంసాక్షి) మండలంలోని ప్రయాణికులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని లేనియెడల ద్విచక్ర వాహనాన్ని సిజ్ చేసి కోర్టులో డిపాజిట్ చేయడం జరుగుతుందని ఇందల్వాయి ఎస్సై భూక్య సుమలత వెల్లడించారు, ఈ మేరకు శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా నేరంగా పరిగణించబడుతుందని ఆమె హెచ్చరించారు, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 22 నుండి ప్రభుత్వ ఆదేశాలను కఠినంగా అమలు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు, ప్రాణ రక్షణ కోసం ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు లేనియెడల భారీ జరిమానా తో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని ఎస్ఐ సుమలత తెలిపారు.

## జాతీయ స్థాయి స్పెల్-బీ పోటీలకు సత్యశోధక్ విద్యార్థులు ఎంపిక

### రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి జాతీయ పోటీలకు అర్హత.. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల అభినందనలు




సిరికొండ, ఆగస్టు 22 (జనంసాక్షి): విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ, విద్యతో పాటు వివిధ పోటీ పరీక్షలు, పోటీల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్న సిరికొండలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి స్పెల్-బీ పోటీలకు పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్పెల్-బీ పోటీల్లో సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఎం. మేఘన, సి. హెచ్. స్వేచ్ఛ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో రాష్ట్ర స్థాయి టాపర్లుగా నిలిచి ఛాంపియన్‌షిప్ అవార్డులు సాధించారు. ఈ ప్రతిభ ఆధారంగా జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలు, పదజాలం, ఉచ్చారణ, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించే విధంగా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు పాఠశాల వర్గాలు తెలిపాయి. విద్యార్థులు వివిధ స్థాయి పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తూ, వారి ప్రతిభకు తగిన వేదికలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సత్యశోధక్ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరుస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకువస్తున్నారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన మేఘన, స్వేచ్ఛలకు పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య శనివారం ప్రవేశ పత్రాలను అందజేసి అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా ఆత్మవిశ్వాసంతో పోటీలో పాల్గొని విజయం సాధించి పాఠశాలకు, సిరికొండ మండలానికి, నిజామాబాద్ జిల్లాకు ఖ్యాతి తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను కూడా ప్రిన్సిపాల్ అభినందించారు. విద్యార్థుల విజయంతో పాఠశాలలో హర్షాతిరేకాలు నెలకొన్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవతను చాటుకున్న గాయత్రి విద్యాసంస్థల విద్యార్థులు

## - రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులకు విద్యార్థులు 32,000/వేలు విరాళం అందజేత

పెద్దపల్లి,ఆగస్టు 22(జనంసాక్షి) : ఇటీవల బసంత్ నగర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెద్దపల్లి మండలం చీకురాయికి గ్రామానికి చెందిన పింకాశి సతీష్ కుటుంబాన్ని శనివారం గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పరామర్శించారు .వారి భార్య కుమారుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు తదుపరి గాయత్రి విద్యానికేతన్,గాయత్రి జూనియర్ కళాశాల మరియు గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు నుండి సేకరించిన విరాళాల 32,000/- రూపాయలను గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ చేతుల మీదుగా పింకాశి సతీష్ కు అందజేయడం జరిగింది. వారి భార్య కుమారుడి పరిస్థితి చాలా విషమంగా ఉందని దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గాయత్రి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.





# ఎస్.ఎల్. గౌడ్ కు అశ్రు నివాళి అర్పించిన డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం

## ఎస్.ఎల్. గౌడ్ మృతి తీవ్రగ్భ్రాంతికరం : డా.మేడిపల్లి సత్యం

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 22 (జనంసాక్షి) :
మానకొండూర్ నియోజకవర్గం, మన్నెంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదగోని లక్ష్మీ నారాయణ గౌడ్ (ఎస్.ఎల్.గౌడ్) గుండెపోటుతో అకాల మరణం చెందడం తీవ్రగ్భ్రాంతికి గురిచేసిందని చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.శనివారం మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి తాజోద్దీన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బండారి రమేష్, గోపు మల్లారెడ్డి, శ్రీనివాస రావు, మామిడాల అనిల్, ఒగ్గు దామోదర్ తదితరులతో కలిసి వారి స్వగ్రామం మన్నెంపల్లి లోని వారి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎన్.ఎస్.యు.ఐ నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీకి సేవలు అందించడంతో పాటు సహకార సంఘం చైర్మన్ గా పదవి చేపట్టి ప్రజాసేవ చేసిన నాయకుడు ఎస్.ఎల్.గౌడ్ ని, కష్టకాలంలో పార్టీని వీడకుండా తన తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీ కోసం విధేయతతో పనిచేసిన నిజమైన కాంగ్రెస్ సైనికుడిని కోల్పోవడం పార్టీకి తీరని లోటని అభిప్రాయపడ్డారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.



# రెవిన్యూ గృహ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి ని మర్యాద పూర్వకంగా కలిసిన సీపీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 జనంసాక్షి :
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ, సమాచార ఽ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మర్యాద పూర్వకంగా కలిసారు.శనివారం జిల్లా పర్యటన లో భాగంగా జిల్లా కు విచ్చేసి కృష్ణ హోటల్ నందు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ మరియు సమాచార ఽ పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పువ్వుల మొక్కను అందజేసి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.జిల్లా లో లా అండ్ ఆర్డర్ పై అడిగి తెలుసుకున్నారు.

# నిబంధనల ప్రకారం పునఃసర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## - అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

## - భూ వివరాల నమోదులో కచ్చితత్వం, పారదర్శకత పాటించాలి

పెద్దపల్లి,ఆగస్టు 22(జనంసాక్షి) :
ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పునఃసర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి, సుల్తానాబాద్ మండలం చిన్నబొంకూర్ గ్రామాల్లో కొనసాగుతున్న పునఃసర్వే పనుల పురోగతిని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో ఇప్పటివరకు పూర్తయిన పునఃసర్వే పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పునఃసర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. నిర్ణీత సమయంలో పునఃసర్వే పనులను పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆదేశించారు.పునఃసర్వే నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు,నిర్దేశిత మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలనిలి అదనపు కలెక్టర్ సూచించారు.భూ వివరాల నమోదులో కచ్చితత్వం, పారదర్శకత పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే పనులు నిర్వహించాలని తెలిపారు.క్షేత్రస్థాయిలో పునఃసర్వేకు సంబంధించి ఎదురయ్యే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని, అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పనులను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు.పునఃసర్వే ప్రక్రియలో భాగంగా చేపట్టే ప్రతి పనిని నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో జిల్లా సర్వే అధికారి, పెద్దపల్లి, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, డి.సోమేశ్వర్ పెద్దపల్లి తాసిల్దార్ రాజయ్య, సుల్తానాబాద్ తాసిల్దార్ బషీరుద్దీన్, సర్వేయర్లు, తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.



# గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు

## కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,ఆగస్టు 22(జనంసాక్షి) :
గ్రామాల్లో పరిపాలన పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పంచాయతీ అధికారులతో జిల్లా కలెక్టర్ గ్రామాల్లో పరిపాలన పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామాలు, రహదారులు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో చేపట్టిన పారిశుధ్య పనులను అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు.గ్రామాల్లో నిర్మించిన డంపింగ్ యార్డులు, సెగ్రిగేషన్ షెడ్లను పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు. రోడ్లపై ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చర్యలు చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు.సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు అమలు చేయాలని, గ్రామాల్లో రోడ్లపై ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దోమల నివారణకు గ్రామాల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు.అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్లు మంజూరయ్యేలా గ్రామస్థాయిలో చర్యలు చేపట్టాలని తెలిపారు.నూతన పింఛన్ల కోసం వచ్చే ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, క్షేత్రస్థాయిలో పక్కా విచారణ నిర్వహించాలని ఆదేశించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.గ్రామాల్లో అక్రమ నిర్మాణాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు జారీ చేయవద్దని స్పష్టం చేశారు.అక్రమ నిర్మాణాలు జరగకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామాల్లో పారిశుధ్యం, ప్రజారోగ్యం, సంక్షేమ పథకాల అమలు, పంచాయతీ పరిపాలన తదితర అంశాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి శ్రీమాల, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

- ◆ సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి
- ◆ అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చూడాలి
- ◆ గ్రామాల్లో అక్రమ నిర్మాణాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వద్దు



# డిగ్రీ తర్వాత మరో దారి.. ఆరోగ్య రంగంలో ఎంబీఏతో విస్తృత అవకాశాలు

## డా. కోరండ్ల మేఘనప్రియ

**రామగిరి జనం సాక్షి ఆగస్టు 22:** డిగ్రీ తర్వాత సంప్రదాయ ఉద్యోగాలకే పరిమితం కాకుండా.. వైద్య పరిజ్ఞానానికి మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను జోడించుకుంటే ఆరోగ్య రంగంలో విస్తృత అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని గోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌కు చెందిన డా. కోరండ్ల మేఘనప్రియ తెలిపారు. ఆసుపత్రులతో పాటు హెల్త్‌టెక్, వైద్య పరికరాలు, ఔషధ, బీమా, డిజిటల్ హెల్త్ రంగాల్లోనూ కెరీర్ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వైద్య, దంత వైద్యం, ఔషధ శాస్త్రం, జీవశాస్త్రం వంటి విభాగాల్లో విద్యనభ్యసించిన వారు తమ రంగ పరిజ్ఞానానికి నిర్వహణ నైపుణ్యాలను జోడించుకోవడం ద్వారా ఆరోగ్య నిర్వహణ రంగంలో విస్తృత అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని పేర్కొన్నారు. భారతదేశంలో ఆరోగ్య నిర్వహణ, ఆసుపత్రి నిర్వహణ వంటి కోర్సులను అందించే అనేక ప్రముఖ విద్యాసంస్థలు ఉన్నాయని తెలిపారు. గోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, నార్సీ మోంజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, కే.జే. సోమయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఐఐఎం జమ్మూ, ఐఐఎం బోధ్‌గయా, ఐఐహెచ్‌ఎంఆర్ విశ్వవిద్యాలయం తదితర సంస్థలు ఈ రంగంలో మంచి అవకాశాలను కల్పిస్తున్నాయని వివరించారు. ఆరోగ్య నిర్వహణ అంటే కేవలం ఆసుపత్రిలో నిర్వాహకుడిగా పనిచేయడం మాత్రమే కాదని ఆమె అన్నారు. ఆరోగ్య నిర్వహణలో ఎంబీఏ చేసిన వారికి వైద్య పరికరాల తయారీ సంస్థలు, ఆరోగ్య సాంకేతిక సంస్థలు, ఔషధ కంపెనీలు, వైద్య పరీక్షల కేంద్రాలు, ఆరోగ్య బీమా సంస్థలు, ఆరోగ్య సలహా సంస్థలు, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల్లోనూ ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. వైద్య పరికరాల సంస్థలు కొత్త పరికరాలను మార్కెట్‌లోకి తీసుకువచ్చే సమయంలో వాటి వినియోగం, ఆసుపత్రుల్లో అవసరం, వైద్యులకు ఉపయోగకరత, ధర నిర్ణయం, మార్కెట్ డిమాండ్ వంటి అంశాలను అర్థం చేసుకుని పనిచేసే నిపుణుల అవసరం ఉంటుందని పేర్కొన్నారు. వైద్య రంగంపై అవగాహనతో పాటు నిర్వహణ, వ్యాపార నైపుణ్యాలు ఉన్న వారికి ఇలాంటి విభాగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయని వివరించారు. మొబైల్ ఆరోగ్య అనువర్తనాలు, ఆన్‌లైన్ వైద్య సేవలు, కృత్రిమ మేధ ఆధారిత ఆరోగ్య పరికరాలు, డిజిటల్ ఆరోగ్య సేవలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో వైద్య రంగాన్ని అర్థం చేసుకునే నిర్వహణ నిపుణులకు డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. దంత వైద్యం చదివిన వారు కూడా కేవలం దంత వైద్యశాలలకే పరిమితం కావాల్సిన అవసరం లేదని, ఆసుపత్రి నిర్వహణ, వైద్య పరికరాలు, ఆరోగ్య సాంకేతిక సంస్థలు, ఆరోగ్య బీమా, ఔషధ రంగం, ఆరోగ్య సలహా సంస్థల్లోనూ కెరీర్‌ను కొనసాగించవచ్చని పేర్కొన్నారు. ఔషధ శాస్త్రం, జీవశాస్త్రం చదివిన వారు కూడా తమ విద్యను ఆరోగ్య నిర్వహణతో



అనుసంధానం చేసుకుని కొత్త కెరీర్ మార్గాలను ఎంచుకోవచ్చన్నారు. ఈ రంగంలో వేతనాలు విద్యాసంస్థ, ఉద్యోగ బాధ్యతలు, సంస్థ, అనుభవాన్ని బట్టి మారుతాయని డా. మేఘనప్రియ తెలిపారు. ప్రముఖ విద్యాసంస్థల్లో ఆరోగ్య నిర్వహణ చదివిన వారికి ప్రారంభ దశలోనే మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. గోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఆరోగ్య నిర్వహణ విభాగానికి 2025?26లో సగటు వార్షిక వేతనం సుమారు రూ.15.5 లక్షలుగా నమోదైందని వివరించారు. "నా డిగ్రీతో నేను చేయగలిగేది ఇదొక్కటే" అనే ఆలోచనను విద్యార్థులు మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. వైద్య పరిజ్ఞానానికి నిర్వహణ నైపుణ్యాలు జోడిస్తే ఒక వ్యక్తికి మాత్రమే కాకుండా వేలాది మందికి మెరుగైన ఆరోగ్య సేవలు అందేలా పనిచేసే అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

# కమ్యూనిటీ కాంటాక్ట్‌తో ప్రజలకు భరోసా

## ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం: సీపీ అంబర్ కిశోర్ ఝా

**8వ కాలనీ (జనంసాక్షి) ఆగస్టు 22:** ప్రజలు ఎలాంటి భయం లేకుండా ప్రశాంత వాతావరణంలో జీవించేలా భరోసా కల్పించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెంచికల్‌పేట్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణలో, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్ రావు, లింగమూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అనుమానాస్పద ప్రాంతాలు, నివాస గృహాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో పత్రాలు లేని 70 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కార్యక్రమానికి హాజరైన సీపీ అంబర్ కిశోర్ ఝా గ్రామ ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల భద్రత కోసం పెట్రోలింగ్ వాహనాలు, బ్లూ కోల్ట్స్‌తో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అందుబాటులో ఉన్న ఇతర వనరులను పోలీసులు సమర్థవంతంగా వినియోగిస్తున్నారని తెలిపారు. అయితే నేరాల నియంత్రణ, చట్టపరమైన చర్యల్లో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.గ్రామంలో లేదా తమ ప్రాంతంలో కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సీపీ సూచించారు. తమకు తెలిసిన వారు, కుటుంబ సభ్యులు లేదా పరిచయస్తులు ఎవరైనా తప్పు చేసినా, నేరాలకు పాల్పడినా వాటిని దాచిపెట్టకుండా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నేరాన్ని ప్రారంభ దశలోనే అడ్డుకుంటే భవిష్యత్తులో తలెత్తే పెద్ద సమస్యలను నివారించవచ్చన్నారు.గతంతో పోలిస్తే నేరాల స్వభావంలో మార్పులు వస్తున్నాయని సీపీ తెలిపారు. ముఖ్యంగా కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు, నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు, పిల్లలు పరస్పర అవగాహనతో మెలగాలని సూచించారు.యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కష్టపడి చదవాలని, క్రీడల్లో రాణించాలని సీపీ పిలుపునిచ్చారు. తమకు



నచ్చిన రంగాన్ని ఎంచుకుని అందులో ముందుకు సాగి దేశానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పని లేకుండా చెడు మార్గాల్లోకి వెళ్లడం వల్ల తల్లిదండ్రులతో పాటు సమాజానికి, ప్రభుత్వ యంత్రాంగానికి కూడా ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు.యువతకు ఉద్యోగ సాధనకు అవసరమైన శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో పోలీసుల తరఫున సాధ్యమైనంత సహకారం అందిస్తామని తెలిపారు. అవసరమైతే ఇతర ప్రభుత్వ శాఖల సహకారంతో శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సింగరేణి సంస్థలో అందుబాటులో ఉన్న అవకాశాలను కూడా యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కష్టపడి పనిచేస్తే తప్పకుండా విజయం సాధించవచ్చని, యువత క్రమశిక్షణతో లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పిలుపునిచ్చారు. ప్రాంతంలోని సీనియర్ పౌరులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను చట్టబద్ధంగా నిర్వహిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే డయల్-112కు కాల్ చేయాలని లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్ రావు, లింగమూర్తి, గోదావరిఖని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ అఫ్జలొద్దీన్, కమాన్‌పూర్ ఎస్ఐ ప్రసాద్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులు అలవర్చుకోవాలి

## చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు..

**చిగురుమామిడి ఆగస్టు 22 (జనంసాక్షి ):** ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని డిఐఈఓ సత్య వర్ధన్ రావు,సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ లు పిలుపునిచ్చారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు శనివారం ఫ్రెషర్స్ డే (నూతన విద్యార్థుల స్వాగతోత్సవం) వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ఆకవరపు భవాని,డీఐఈఓ సత్యవర్ధన్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ శర్మ మాట్లాడుతూ ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు.కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న అత్యాధునిక సదుపాయాలను, కాలేజీ సాధిస్తున్న ప్రగతిని వివరించారు.విద్యార్థులు క్రమశిక్షణతో,కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి తమ వంతు అన్ని రకాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు.ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదివి తల్లిదండ్రులకు,కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.వేడుకల్లో భాగంగా సీనియర్ విద్యార్థులు నూతనంగా చేరిన విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులంతా ఉత్సాహంగా కేరింతలు కొడుతూ సందడి చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం సభ్యులు సత్యనారాయణ,మహేందర్ కుమార్,రాజేశ్వరరావు,జగన్ మోహన్ రెడ్డి జనార్ధన్, ఇల్లందుల సంపత్ కుమార్, రవికుమార్,గోవర్ధన్, మహేందర్, చంద్రశేఖర్, కృష్ణమోహన్,అనిత, స్వరూప,మమత,కవిత, వాలీ పాషా,తిరుపతి, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# హుస్నాబాద్ టు కొత్తపల్లి నాలుగు వరుసల రోడ్డు విస్తరణకు

## హైకోర్టు స్టేటస్కో ఉత్తర్వులు పొడిగింపు..

**చిగురుమామిడి ఆగస్టు22 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామం నుండి సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ వ్యవహారంలో చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామంలో నాలుగు వరసల రహదారి విషయంలో తెలంగాణ హైకోర్టు 05/08/2026న కీలక స్టేటస్ కో ఉత్తర్వులు జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందే,21/08/2026న జరిగిన హైకోర్టులో రిట్ పిటిషన్ పై ఆర్ అండ్ బి వారు గ్రామపంచాయతీ కీలక రెస్పాండెంట్స్ ఎవరు హాజరు కాలేదని తెలిసింది.తధానుగుణంగా ఈ కీలక రెస్పాండ్లకు 24/09/2026వరకు కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని గౌరవ హైకోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద కీలక ఉత్తర్వులు జారీ చేసినట్లు బాధితులు తెలిపారు.అదేవిధంగా ఇండ్లు కోల్పోతున్న బాధితుల పక్షాన హైకోర్టు స్టేటస్కు సెప్టెంబర్ 30వరకు పొడగింపు ఉత్తర్వులు జారీ చేశారు.హైకోర్టులో స్టేటస్ కో ఉత్తర్వులు పొడగింపు జారీ చేయడం హుస్నాబాద్ నియోజకవర్గంలో మరొక్కసారి చర్చనీయాంశాంగా మారింది.



# విజన్ హై స్కూల్ లో వరలక్ష్మి వ్రతం

**కొత్తపల్లి ఆగస్టు 22 (జనంసాక్షి)**

ఈ రోజు కరీంనగర్ లోని విజన్ హై స్కూల్ లో శ్రావణ మాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత వేడుకలు నిర్వహించుకున్నారు. అదేవిధంగా ఈరోజు పేరెంట్ స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం వల్ల ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యార్థులు తో కలిసి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ లక్ష్మీదేవి కృపా కటాక్షాలు ప్రత్యేకంగా మనందరిపై ఉండాలని ఆ దేవి దయ వల్ల మనందరం ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఎల్లవేళలా ఉండాలని లక్ష్మీదేవిని ప్రార్థించడం జరిగింది. . ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సందవేణి వెంకట్ , ఇంచార్జ్ ప్రతిభ భారతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మంత్రి కొండ సురేఖ ఆత్మ విమర్శ చేసుకోవాలి

◆ ఒకవైపు రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా పదవిని అనుభవిస్తూనే

◆ మరోవైపు ఆమె కూతురు కొండ సుస్మిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేస్తున్న వ్యాఖ్యలను మంత్రి కొండా సురేఖ ఖండించకపోవడం చాలా విచారకరం

◆ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణరావు

**పెద్దపల్లి,ఆగస్టు 22(జనంసాక్షి) :** హైదరాబాదులోని అసెంబ్లీ సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద సహచర ప్రభుత్వ విప్ లు, ఎమ్మెల్యేలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూతురు వాక్యాలతో తనకు సంబంధం లేదని మంత్రి కొండ సురేఖ బుకాయించడం సరికాదన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి చేసిన వీరోచిత పోరాటం ఫలితంగా,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల త్యాగాల ఫలితంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలకమైన మంత్రి పదవిని కట్టబెడితే ఆ పదవిని అనుభవిస్తూనే మరోవైపు ముఖ్యమంత్రి పై, ఆయన సోదరులపై కొండ సురేఖ కుటుంబం విమర్శలకు దిగడం పట్ల ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు.నిద్రాహారాలుమాని సుశిక్షితులైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేసిన కష్టార్జితం వల్ల, మరోవైపు ఎన్నో అవమానాలు,నిర్బంధాలను, కఠినమైన జైలు జీవితాలను అనుభవించిన రేవంత్ రెడ్డి వల్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నగ్నసత్యాన్ని ఎవరు కాదనలేరన్నారు. ఎంతోమంది అర్హులు ఉన్నప్పటికీ సీనియర్ నాయకురాలిగా గుర్తించి బీసీ మహిళగా క్యాబినెట్ మంత్రిగా కొండ సురేఖకు అవకాశం కల్పిస్తే,ఆమె చేసే రాజకీయం చూస్తుంటే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల మనసులు ఎంతగానో గాయపడుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ విజయరమణ రావు ఆవేదన వ్యక్తం చేశారు.కూతుర్లు,కుమారులు చేసే పనులకు



తల్లిదండ్రులు బాధ్యత వహించడం సహజమనే కనీస సాంప్రదాయాలకు కొండా సురేఖ తిలోదకాలు ఇస్తోందని అన్నారు. అలాంటిది ఏకంగా సీఎం పైనే తీవ్రమైన విమర్శలకు దిగిన తన ఇంట్లోనే ఉంటున్న తన కూతురు వాక్యలను ఎందుకు ఖండించడం లేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు సురేఖను ప్రశ్నించారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా యూరాలజీ శస్త్రచికిత్స - డాక్టర్ కే శ్రీధర్. సూపర్డెంట్

**పెద్దపల్లి,ఆగస్టు 22 (జనంసాక్షి) :** పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని చందపల్లి గ్రామానికి చెందిన 59 సంవత్సరాల మహిళ మూత్ర విసర్జన సమయంలో మంట తో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి రాగా వైద్యులు పరీక్షలు







నిర్వహించగా, ఎడమవైపు కిడ్నీలో దీర్ఘకాలంగా కిడ్నీలో రాళ్లు ఉండటంతో ఆ కిడ్నీ పనితీరు పూర్తిగా దెబ్బతిని అది శరీరంలో ఉండటం వలన భవిష్యత్తులో ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉండటంతో శనివారం ఆ నాన్-ఫంక్షనల్ కిడ్నీని (ఎడమ నేపరాక్టమి )ద్వారా విజయవంతంగా తీసివేయడం జరిగిందని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ పత్రిక ప్రకటనలోతెలిపారు.ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. అలాగే పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామానికి చెందిన 46 సంవత్సరాల మహిళకు నెల రోజుల క్రితం కిడ్నీలో రాళ్లు ఉండటంతో (డిజె స్టంట్ ) వేయడం జరిగిందనీ శనివారం ఆ మహిళకు డిజె స్టంట్ తీసివేయడం జరిగిందన్నారు. ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఈ రెండు శస్త్ర చికిత్సలలో యురాలజిస్ట్ డాక్టర్ సంతోష్ రెడ్డి, సీనియర్ జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రాము, అనేసస్తేషియా డాక్టర్ భవాని, డాక్టర్ స్వాతి మరియు డాక్టర్ కృష్ణవేణి పాల్గొన్నారు. ఈ విజయవంతమైన శస్త్ర చికిత్సలలో పాల్గొన్న వైద్య బృందాన్ని ఓటి సిబ్బందిని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.పెద్దపల్లి జిల్లా మరియు పరిసర ప్రాంత ప్రజలు ఇటువంటి అరుదైన సేవలను వినియోగించుకోగలరని జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మైన్ క్లోజర్ నిధులను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సద్వినియోగం చేయాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

◆ మహిళా సాధికారత, ప్రత్యామ్నాయ జీవనోపాధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

◆ పండ్ల, ఔషధ, స్థానిక జాతుల మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపట్టాలి

◆ నీటి వనరుల సంరక్షణ, ఎకో టూరిజం, క్లీన్ ఎనర్జీ, పారిశుధ్య కార్యక్రమాలను ప్రోత్సహించాలి

**పెద్దపల్లి,ఆగస్టు 22(జనంసాక్షి) :** మైన్ క్లోజర్ కింద అందుబాటులోకి వచ్చిన నిధు లను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సమర్థ వంతంగా వినియోగించి, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు ప్రత్యామ్నాయ జీవనోపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఐడీఓసీలో లిమైన్ క్లోజర్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మైన్ క్లోజర్ నిధులతో చేపట్టే కార్యక్రమాలు గనుల ప్రభావిత ప్రాంతాల ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా ప్రణాళి కలు రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా యువతకు లిలిస్కిల్ డెవలప్మెంట్, వివిధ వృత్తి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదేశించారు.ఎన్ ఎ సి ఆధ్వర్యంలో సినిమాటోగ్రఫీ వంటి ఆధునిక నైపుణ్యాల్లో యువతకు శిక్షణ అందించే అవకాశా లను పరిశీలించాలని సూచించారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించే విధంగా మహిళా సాధికారత కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి అవసరమైన కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయం,అనుబంధ రంగాల అభివృద్ధి ద్వారా ప్రత్యామ్నాయ జీవనోపాధి అవకాశాలను పెంపొందించాలని తెలిపారు.మైన్ క్లోజర్ నిధులతో పండ్ల, ఔషధ, స్థానిక జాతుల మొక్కల పెంపకం,అటవీ అభివృద్ధి కార్యక్రమా లను చేపట్టి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆదేశించారు.అలాగే ఎకో టూరిజం అభివృద్ధి, వృక్షజాలం-జంతుజాల సంరక్షణ,నీటి వనరుల నిర్వహణ-సంరక్షణకు సంబంధించిన కార్యక్రమా లను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, కళలు-- సంస్కృతి పరిరక్షణ, సుస్థిర జీవన విధానాలు, పారిశుధ్య కార్యక్రమాలకులిలి కూడా మైన్ క్లోజర్ నిధులను సద్వినియోగం చేసుకునేలా ప్రతి పాదనలు సిద్ధం చేయాలని తెలిపారు.చేపట్టే ప్రతి కార్యక్రమానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు.మైన్ క్లోజర్ నిధులతో చేపట్టే పనుల వల్ల ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగేలా శాఖల మధ్య సమన్వయంతో పని చేయాలని, ప్రతిపాదిత కార్యక్రమాల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని స్పష్టం చేశారు.ఈ సమా వేశంలో ఇన్చార్జ్ డీ.పీ.ఓ.శ్రీమాల, సింగరేణి ఆర్జీ-1,ఆర్ 2,ఆర్ జీ 3 ప్రతినిధులు,జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్,జీ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీధర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## డీ-అడిక్షన్ కేంద్రాల ఏర్పాటుకు అర్హత కలిగిన స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

### కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,ఆగస్టు 22(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న జాతీయ మాదకద్రవ్య డిమాండ్ తగ్గింపు కార్యాచరణ పథకం కింద జిల్లా డీ-అడిక్షన్ కేంద్రాల ఏర్పాటు, నిర్వహణకు అర్హత కలిగిన స్వచ్ఛంద సంస్థల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మాదకద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించడం, మాదకద్రవ్యాల బారిన పడిన వారికి చికిత్స, పునరావాసం,అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టేందుకు జిల్లా డీ-అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేసి నిర్వహించేందుకు అర్హత కలిగిన స్వచ్ఛంద సంస్థలు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అర్హత కలిగిన ఆసక్తిగల స్వచ్ఛంద సంస్థలు కేంద్ర సామాజిక న్యాయం,సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన ఈ-అనుదాన్ పోర్టల్ ద్వారా నేరుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని,కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులు సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.దరఖాస్తులను ఈ-అనుదాన్ పోర్టల్ ద్వారా సమర్పించాలని,ఇతర వివరాల కోసం జిల్లా సంక్షేమ అధికారి, మహిళా,శిశు,దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ,పెద్దపల్లి కార్యాలయంలో పనివేళల్లో నేరుగా,9440852495 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## తల్లో గేదే లే !!

## సమస్యల పరిష్కారంలో తనకు సాటి లేరు ఎవరు

**- అతనే కౌన్సిలర్ చింతల రాజు - నిత్యం వార్డు సమస్యలపైనే**

**- ఏ లోటు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం**

**సుల్తానాబాద్,ఆగస్టు 22(జనంసాక్షి) :**
అదొక అభివృద్ధి కి నోచుకోక ఆమడ దూరంలో ఉన్నటువంటి ఎనిమిదవ వార్డు. ఆ,వార్డులో అన్ని సమస్యలే, అయినా కానీ, ఏమాత్రం తలోగ్గక ఆ,వార్డు అభివృద్ధి కోసం నిరంతరం వార్డు ప్రజల పక్షాన నిలిచి అన్ని సమస్యలు పరిష్కారం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు కౌన్సిలర్ చింతల రాజు. ఎనిమిదవ వార్డులో లో వోల్టేజ్ కరెంటు సమస్య ఉన్నందున, ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి కరెంటు లైన్ అడ్డు వస్తుండడంతో, 11 కెవి లైన్ ను ఇటు సమస్యను పరిష్కరించాలని కరెంట్ ఏఇ కి తెలుపగా,కరెంటు అధికారులతో కలిసి,ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ చింతల రాజు, వార్డు తిరిగి సమస్యలను దగ్గర ఉండి చూపించి వివరించి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇట్టి సమస్యను అధిగమించాలంటే ట్రాన్సూరం 15 రోజుల్లో ఏర్పాటు చేస్తానని, 11 కెవి షిఫ్టింగ్ రేపటి నుండి పనులు ప్రారంభిస్తామని ఏ ఇ కిషోర్ తెలిపారు. ఇప్పటికే సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టిన కౌన్సిలర్ వార్డులో లో వోల్టేజి,సమస్య తీవ్రంగా ఉండడంతో శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నారనడంలో సందేహం లేదు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చింతల రాజు మాట్లాడుతూ, 8వ వార్డులో అపరిష్కృతంగా ఉన్నటువంటి ప్రతి సమస్యను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ , మున్సిపల్ కమిషనర్ టి రమేష్ సహకారంతో ఎనిమిదవ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని చింతల రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిక్ సిబ్బంది సుధాకర్ ,చెన్నూరు రవి,దండుగుల ఐలయ్య,రేగుల ధర్మయ్య, కవ్వంపల్లి శ్రీను వార్డు ప్రజలు,ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం రాజన్న ఆలయ నిర్మాణ పనులు చేపట్టాలి

**- ఆలయ విస్తరణ అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**

**వేములవాడ, ఆగస్టు 22(జనంసాక్షి):**
వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి, నిత్యాన్నదాన సత్రం నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ శనివారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులను ప్రణాళిక ప్రకారం చేపట్టి, వేగవంతంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన పురోగతిని అధికారులను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, నిర్మాణ ప్రక్రియలో జాప్యం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేందుకు మరింత మంది కూలీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ గడువులోగా ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేసేలా చూడాలని, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు.సమావేశంలో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ఈ భీమ్లా నాయక్, ఆలయ ఈవో రమాదేవి, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, మోతిలాల్ స్థపతి, సూర్యనారాయణ మూర్తి, తదితరులు ఉన్నారు.






## అయ్యప్ప దేవాలయానికి విశిష్ట అన్నపూర్ణ పురస్కారం

**సుల్తానాబాద్,ఆగస్టు 22(జనంసాక్షి) :**
మండల కేంద్రంలోని నీరుకుల్ల రోడ్డులో గల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం కు విశిష్ట అన్నపూర్ణ పురస్కారం లభించింది. శనివారం హైదరాబాద్ లోని శ్రీ త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో మహా శాస్త్ర సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నపూర్ణ పురస్కార ప్రథనోత్సవం 2026 కు గాను అన్నపూర్ణ ఉత్తమ సేవా పురస్కారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప సుల్తానాబాద్ దేవాలయంకు పందల రాజ వంశీయులు శ్రీ శ్రీ రాజ తిరునాళ్ సురేష్ వర్మ రాజావారి చేతుల మీదుగా అన్నపూర్ణ పురస్కారాన్ని శ్రీ శ్రీ కుసుమ ప్రదీప్ తాంత్రి గురుస్వామి చే అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు అబ్బు బుచ్చిరెడ్డి, అంతటి లక్ష్మణ్, ఆరపెల్లి రత్నం, లెక్కల గంగాధర్, గరిగే శ్రీనివాస్,తో,పాటు భక్తులు పాల్గొన్నారు.

## మహిళా సంఘా భవనాన్ని మంజూరు చేయిస్తా

**మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య**



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 22, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో మహిళా సంఘ భవనాన్ని మంజూరు చేయిస్తానని మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ మంజునాథ మహిళా సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థలాన్ని ఎంపిక చేసి భవన నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఒక మహిళా సంఘానికి భవనం లేకపోవడం నిజంగా బాధాకరమన్నారు, తప్పకుండా స్థలం పరిశీలించి భవన నిర్మాణం కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని మహిళా సంఘ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వివో ఏ నీలిమ సంఘం అధ్యక్షురాలు భాగ్యమ్మ, సిసిఆర్పి లింగాల లత, మహిళలు పాల్గొన్నారు.

## డీ-అడిక్షన్ కేంద్రాల ఏర్పాటుకు అర్హత కలిగిన స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి,ఆగస్టు 22(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లాలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న జాతీయ మాదకద్రవ్య డిమాండ్ తగ్గింపు కార్యాచరణ పథకం కింద జిల్లా డీ-అడిక్షన్ కేంద్రాల ఏర్పాటు, నిర్వహణకు అర్హత కలిగిన స్వచ్ఛంద సంస్థల నుంచి ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మాదకద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించడం, మాదకద్రవ్యాల బారిన పడిన వారికి చికిత్స, పునరావాసం,అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టేందుకు జిల్లా డీ-అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేసి నిర్వహించేందుకు అర్హత కలిగిన స్వచ్ఛంద సంస్థలు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అర్హత కలిగిన ఆసక్తిగల స్వచ్ఛంద సంస్థలు కేంద్ర సామాజిక న్యాయం,సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన ఈ-అనుదాన్ పోర్టల్ ద్వారా నేరుగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని,కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులు సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.దరఖాస్తులను ఈ-అనుదాన్ పోర్టల్ ద్వారా సమర్పించాలని,ఇతర వివరాల కోసం జిల్లా సంక్షేమ అధికారి, మహిళా,శిశు,దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ,పెద్దపల్లి కార్యాలయంలో పనివేళల్లో నేరుగా,9440852495 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పెద్దపల్లి మున్సిపాలిటీలో కార్యాలయంలో "చేయూత" పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ

**- ఆగస్టు 25 లోపు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ విజ్ఞప్తి**

**పెద్దపల్లి,ఆగస్టు 22(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "చేయూత" పెన్షన్ పథకం లబ్ధిదారుల ఎంపిక, దరఖాస్తుల ప్రక్రియ పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటివరకు మున్సిపల్ పరిధిలో మొత్తం 644 దరఖాస్తులను ఆన్లైన్ చేయడం జరిగిందని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ,ప్రభుత్వం తరపున దరఖాస్తుల స్వీకరణకు ఆగస్టు 31 వరకు గడువు ఉన్నప్పటికీ, చివరి దశలో సాంకేతిక సమస్యలు (టెక్నికల్ ఇష్యు ) తలెత్తే అవకాశం ఉంది,కాబట్టి,అర్హులైన దరఖాస్తుదారులు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొనకుండా ఉండేందుకు,ఆగస్టు 25 తేదీలోపు పెన్షన్ దరఖాస్తుకు అవసరమైన అన్ని ధృవీకరణ పత్రాలను తమ వార్డ్ ఆఫీసర్ కు ఇవ్వాలని లేదా మున్సిపల్ కార్యాలయం లో ఇవ్వాలని, తమ దరఖాస్తు ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు షూ పంపిణీ



**సుల్తానాబాద్,ఆగస్టు 22(జనం సాక్షి):**
ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు శనివారం ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ ప్రభుత్వం అందజేసిన షు లను పాఠశాలలో అందజేశారు. ఈ సందర్భంగా వరప్రదీప్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువులో రాణించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో అభ్యసించిన విద్యార్థులకు ఉద్యోగాలలో గుర్తింపు ఉంటుందన్నారు. మున్సిపల్ పరిధిలోని దర్గా నగర్ ప్రైమరీ పాఠశాలలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత ప్రభుత్వం ఉచితంగా అందజేసిన షూ లను విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని చదువులో ముందుండాలని తెలిపారు.

## లోక్ అదాలత్ లతో సమ న్యాయం

**జడ్జి దుర్గం గణేశ్**




**సుల్తానాబాద్, ఆగస్టు 22 (జనంసాక్షి) :**
లోక్ అదాలత్ లతో ఇరు వర్గాలకు సమ న్యాయం అందుతుందని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లలో ఇరు పక్షాల అంగీకారంతో రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. కక్షిదారులు వ్యయ ప్రయాసలకు గురికాకుండా ఇరు వర్గాలు రాజీ ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ తీర్పులపై ఎలాంటి అప్పీలు ఉండదని తెలిపారు. అనంతరం సీనియర్ సిటిజన్లు రిటైర్డ్ ఉపాధ్యాయులు అల్లం భాగ్యలక్ష్మి- సత్యనారాయణ దంపతులతో పాటు రిటైర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ,ఖాలిక్,నర్సయ్య లను జడ్జి దుర్గం గణేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ లోక్ అదాలత్ లో పలు క్రిమినల్ కేసులు,కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు,చెక్ బౌన్స్,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోద్నాల రవీందర్,ఏజీపీ దూదం ఆంజనేయులు, సెంకడ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, లోక్ అదాలత్ సభ్యులు మాదారి ఆంజనేయులు, చీకటి సంతోష్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, న్యాయవాదులు, పడాల శ్రీరాములు, ఆకారపు సర్వోత్తం రెడ్డి, కోడం అజయ్,బోయిని భూమయ్య,జోగుల రమేష్,రుద్రారపు నర్సయ్య,గుడ్ల వెంకటేష్,వేముల స్నేహ,మాదారి పృథ్వీ,బొల్లిలి శ్యామ్, మండల రమేష్, కోర్టు సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.